SCAN ME

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 27 | మంగళవారం, 16 జూన్, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసాచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 27 | TUESDAY, JUNE 16, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


తెలంగాణ ఏర్పాటును కాదు..

## విభజన తీరునే వ్యతిరేకించాం

• 12 ఏళ్ల ప్రస్థానంలో అనేక పోరాటాలు.. విజయాలు.. పరాజయాలు • మార్పు కోసం ఎవరైనా ప్రయత్నించవచ్చు.. • అందుకు కాక్రోచ్ జనతా పార్టీయే ఉదాహరణ: పవన్

2



## ఏపీలో పెట్టుబడులు పెట్టండి

• ఏపీకి 1,000 కిలోమీటర్ల సుదీర్ఘ సముద్ర తీరం • లాజిస్టిక్స్ పరంగా అనేక అనుకూలతలు • హైవేలు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, రైల్వే కనెక్టవిటీ • ఆక్వాకల్చర్‌లో నంబర్ 1గా ఉన్న రాష్ట్రం • సింగపూర్‌లో ప్రముఖ సంస్థల ప్రతినిధులతో చంద్రబాబు నాయుడు భేటీ

అమరావతి, జూన్ 15 (వార్త వేదిక సూర్య):

ఏపీకి 1,000 కి.వి సుదీర్ఘ సముద్ర తీరం ఉందని.. లాజిస్టిక్స్ పరంగా అనేక అనుకూలతలు ఉన్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. హైవేలు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, రైల్వే కనెక్టవిటీ ఉందని సీఎం మిగతా 2లో..

## మెట్రో విస్తరణకు కిషన్‌రెడ్డే అడ్డు

• హైదరాబాద్ అభివృద్ధిని విస్మరించిన కేంద్రమంత్రి • కెసిఆర్ కనుసన్నల్లో పనిచేస్తున్న గంగాపురం • ఎన్‌వోసి ఇప్పించడంలో కూడా విఫలం • ఎల్‌అండ్‌టికి రుణ బదలాయంపును అడ్డుకున్న పెద్దమనిషి • అభివృద్ధి జరిగితే పుట్టగతులు ఉండవనే భయంలో బిజెపి • మోడీ హామీల అమలుపై చెప్పండి.. నేను రాజీనామాకు సిద్ధం • మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి లక్ష్యంగా సిఎం రేవంత్ విమర్శలు

హైదరాబాద్, జూన్ 15 (వార్త వేదిక సూర్య):

మెట్రో విస్తరణను బీఆరఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మెట్రో విస్తరణ జరిగేచోట బీఆరఎస్, బీజేపీ ఎమ్మెల్యేలే ఉన్నారని తెలిపారు. సమస్యలపై మాట్లాడదామంటే కేంద్రమంతి కిషన్‌రెడ్డి సమయం ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. సోమవారం సచివాలయంలో సిఎం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కిషన్‌రెడ్డి బాధ్యత తీసుకుని మాట్లాడాలని సూచించారు. మెట్రో విస్తరణకు కిషన్‌రెడ్డి నిధులు విడుదల చేయిస్తారా? లేదా? అని ప్రశ్నించారు. లోన్ బదిలీ కాకుండా కిషన్‌రెడ్డి వల్లే మెట్రో విస్తరణ ఆగిందని ఆరోపించారు. మెట్రో విస్తరణకు రూ.40 వేల కోట్లు కావాలని సూచించారు. అంతా తామే భరిస్తామని.. ఎన్‌వోసి ఇవ్వాలని కేంద్రాన్ని కోరామని ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యం లేకుండా మెట్రోను తాము విస్తరిస్తామని కేంద్ర పెద్దలతో తాము చెప్పామని పేర్కొన్నారు. రాజకీయంగా నష్టం జరుగుతోందని మెట్రోపై కిషన్‌రెడ్డి కుట్ర పన్నారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. రుణం ఇవ్వకపోతే కనీసం ఎన్‌వోసి అయినా ఇప్పించరా? అని నిలదీశారు. నిధులు ఇప్పించి ఎన్‌వోసి ఇస్తే శాలువా కప్పి ఆయనను సన్మానిస్తామని తెలిపారు. కిషన్‌రెడ్డిని కేసీఆర్ తిట్టినట్లు తాను తిట్టలేదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ డైరెక్షన్‌లోనే కేంద్రమంత్రి పనిచేస్తున్నారని ఆరోపించారు. మిగతా 2లో..



### 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక'తో ప్రజలకు చేరువయ్యాం

• అన్ని శాఖలు చేపట్టిన కార్యక్రమాలకు ప్రచారం కల్పించాలి • గ్రామాల్లో వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలి • మీడియా, డిజిటల్ మీడియా ద్వారా చేసిన పనులకు ప్రాచుర్యం • క్షేత్రస్థాయిలో వెళ్లని అధికారులపై చర్యలు తప్పవు • ప్రగతి ప్రణాళికపై సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష

2లో..



సోమవారం రాజ్‌భవన్ ప్రభుత్వ పాఠశాలలో అల్పాహారం పథకాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించిన అనంతరం విద్యార్థులు బ్రేక్‌ఫాస్ట్ చేస్తున్న దృశ్యం

## మోగిన బడిగంటలు

• రాష్ట్రవ్యాప్తంగా తెరుచుకున్న స్కూళ్లు • మళ్లీ రోడ్డెక్కిన బస్సులు, ఆటోలు • కొన్నిచోట్ల విద్యార్థులకు స్వాగతం పలికిన ఉపాధ్యాయులు • రాజ్‌భవన్ స్కూల్‌లో 'బ్రేక్‌ఫాస్ట్ విత్ మిల్క్' పథకం ప్రారంభించిన మంత్రి పొన్నం

హైదరాబాద్ ప్రతినిధి, జూన్ 15 (వార్త వేదిక సూర్య):

వేసవి సెలవులు ముగియడంతో సోమవారం స్కూళ్లు పునఃప్రారంభం అయ్యాయి. ఇన్నాళ్లూ ఇంటికే పరిమితం అయిన విద్యార్థులు మళ్లీ బడిబాట పట్టారు. ఉదయమే మళ్లీ ఆటోలు, బస్సులు రయ్‌మంటూ రోడ్లపైకి వచ్చాయి. స్కూల్లను ముస్తాబు చేయడంతో విద్యార్థులు కేరింతలు కొడుతూ స్కూళ్లకు చేరారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు తెరుచుకున్నాయి. దీంతో విద్యార్థులు బడిబాట పట్టారు. పాఠశాలలకు తొలిరోజు వస్తున్న విద్యార్థులకు ఉపాధ్యాయులు ఘనంగా స్వాగతం పలికారు. అల్పాహారం ఏర్పాటు



చేశారు. ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. వేసవి సెలవులతో బోసిపోయిన పాఠశాలలు సందడిగా మారాయి. తెలంగాణలో పాఠశాలలు తెరచుకోవడంతో తల్లిదండ్రులు మళ్లీ బిజీ అయ్యారు. కొత్త పుస్తకాలు.. ఏకరూప దుస్తులతో బడులకు వెళ్లే చిన్నారులతో సందడి నెలకొంది. ఈసారి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కొత్తగా మిగతా 2లో..

డా॥ ఆర్. మాధవరెడ్డి హాస్పిటల్
ప్రశాంత్ నర్సింగ్ హోమ్

మా వద్ద: గైనకాలజీ (స్త్రీల వైద్యనిపుణులు), జనరల్ సర్జరీ, లాప్రోస్కోప్ సర్జరీ స్పెషలిస్టులచే వైద్యం అందించబడును.

నొప్పులు లేకుండా నార్మల్ డెలివరీ చేయడం మా ప్రత్యేకత

★ జనరల్ సర్జరీ
★ అపెండిక్స్
★ హెర్నియా
★ హైడ్రోసిస్
★ వరిబీజం
★ పైల్స్ (అర్షమొలలు)
★ సిజేరియన్
★ థైరాయిడ్
★ రొమ్ము గడ్డలు
★ పిత్తాశయంలో రాళ్ళు (గాల్ బ్లాడర్)
★ గర్భ సంచి వ్యాధులు
★ ట్యూబెక్టమి
★ ఫిషర్, ఫిస్టుల

పై సేవలకు అతి తక్కువ ఖర్చుతో చేయబడును.

24/7 EMERGENCY SERVICE

ఫార్మసీ, ల్యాబ్, ఇ సి జి సౌకర్యం కలదు.

మావద్ద: ప్రతిరోజు స్కానింగ్‌లు, ఆపరేషన్లు చేయబడును.

సెల్: 9666777547, 9966850255

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
మంగళవారం 16 జూన్, 2026
సంపుటి: 2 | సంచిక: 27
Follow:

# మెట్రో విస్తరణకు కిషన్‌రెడ్డే అడ్డు

(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్‌కు లొంగిపోయి కిషన్‌రెడ్డే అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. ఆయన వెనుక కేటీఆర్ ఉన్నారని ఆరోపించారు. కేటీఆర్ కుట్రలకు కేంద్ర మంత్రి సహకరిస్తున్నారని ఆక్షేపించారు.కేటీఆర్ కుట్రలు చేస్తుంటే.. కిషన్‌రెడ్డి అమలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కిషన్‌రెడ్డికి అంత తెలివిలేదని.. కేటీఆర్ చెప్పిందే చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. మెట్రోలో ప్రయాణించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచిస్తున్నారని తెలిపారు. ప్రధాని సూచనలను తాము అమలు చేయాలని చూస్తుంటే.. ఆయన ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. ఫేజ్‌1ను కేంద్రం స్వాధీనం చేసుకోవాలని సూచించారు. ఫేజ్‌2 నిర్మించుకోవాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. అహ్మదాబాద్ మెట్రోకు అనుమతులు, నిధులు వచ్చాయని ప్రస్తావించారు. హైదరాబాద్‌కు మాత్రం అనుమతులు, నిధులు ఎందుకు రావట్లేదని ప్రశ్నించారు. విశాఖపట్నం మెట్రో నిర్మాణానికి కూడా అనుమతి ఇచ్చారని తెలిపారు. తెలంగాణపై కేంద్రానికి ఎంత వివక్ష ఉందో ఈ విషయంలో అర్థమవుతోందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. మెట్రో రైలు నిర్మాణంలో హైదరాబాద్ కంటే ఇతర నగరాలు ముందున్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. మొదటి దశలో రూ.15 వేల కోట్లతో పూర్తి కావాల్సిన మెట్రో రైలు నిర్మాణ వ్యయం రూ.22 వేల కోట్లకు పెరిగిందన్నారు. కేసీఆర్ పాలనలో ప్రజలు ప్రయాణించాల్సిన ప్రాంతాల్లో మెట్రో విస్తరణ జరగలేదని విమర్శించారు. సెకండ్ ఫేజ్‌లో మెట్రో విస్తరణ అనుమతి కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చామన్నారు. అయితే, ఏడాదికి రూ.400 కోట్ల నష్టం వస్తుందని ఎలఅండ్‌టీ చెప్పిందని, ఆర్థిక ఇబ్బందుల వల్ల మెట్రో విస్తరణకు ఆ సంస్థ ఒప్పుకోవట్లేదని వివరించారు. రూ.30వేల కోట్ల ఎలఅండ్‌టీ ఆస్తుల్ని రూ.15వేల కోట్లకు ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఎలఅండ్‌టీకి రూ.13,600 కోట్ల అప్పు ఉంది. ఐఆరఎఫ్‌సీ నుంచి ఎల్‌అండ్‌టీకి రూ.13,600 కోట్ల రుణాలు ఇప్పించాం. ఆ మొత్తానికి 4 శాతం వడ్డీగా రుణం ఇప్పించాం. రేవంత్‌రెడ్డిని తేలికగా పని చేయిస్తే.. తెలంగాణలో భాజపాకి ఇబ్బందులు వస్తాయని సహచర కేంద్ర మంత్రులు మనోహర్‌లాల్ ఖట్టర్, అశ్వినీ వైష్ణవ్‌కు కిషన్‌రెడ్డి చెప్పారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చినా.. లోన్ డబ్బులు ఎలఅండ్‌టీకి ట్రాన్స్‌ఫర్ కాలేదన్నారు. ఐఆరఎఫ్‌సీ లోన్ మంజూరు చేయకుండా కిషన్‌రెడ్డి అడ్డుకున్నారు. తెలంగాణ నుంచి కేంద్ర క్యాబినెట్‌లో ఉన్న కిషన్‌రెడ్డికి నగరాన్ని అభివృద్ధి చేసే బాధ్యత లేదా అని ప్రశ్నించారు.కేసీఆర్, కేటీఆర్ కలిసి ఆయన మెట్రో ఫేజ్‌2ను అడ్డుకున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో భాజపాకు కేసీఆర్ సహకరించినందుకు కిషన్‌రెడ్డి గురుదక్షిణ చెల్లిస్తున్నారు. అహ్మదాబాద్, విశాఖ మెట్రోలకు అనుమతులిచ్చి హైదరాబాద్‌కు ఆపారు. తెలంగాణపై కేంద్రం వివక్ష కొనసాగిస్తోంది. కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం వద్దే మెట్రో ఫేజ్‌2 ఆగింది. హైదరాబాద్‌కు 2023లోనే ట్రిపుల్ ఆర్‌ను కేంద్రం ప్రకటించింది. అది ఇంకా సాకారం కాలేదు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ హామీ ఇచ్చి నెరవేర్చలేదు. ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామని అన్నారు. అన్నింటికీ బాధ్యత వహిస్తూ మోదీ రాజీనామా చేస్తే.. మేమ చేస్తాం అని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయనందుకు సీఎం రేవంత్‌రెడ్డి రాజీనామా చేస్తారా? అంటూ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సవాల్ విసరగా, సవాల్‌పై సీఎం రేవంత్‌రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. 'మోదీ హామీల లెక్క తేల్చండి.. ఆ తర్వాత నా రాజీనామా గురించి మాట్లాడండి' అంటూ ప్రతి సవాల్ విసిరారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపై ముందుగా సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. దేశ ప్రజలకు ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని, విదేశాల్లోని నల్లధనాన్ని తీసుకువచ్చి ప్రతి భారతీయుడి బ్యాంకు ఖాతాలో రూ.15 లక్షలు జమ చేస్తామని మోదీ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ హామీలు ఎంతవరకు అమలయ్యాయో దేశ ప్రజలకు స్పష్టత ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. రెండు కోట్ల ఉద్యోగాల కల్పన, ప్రతి ఖాతాలో రూ.15 లక్షల జమ వంటి కీలక హామీలు నెరవేర్చకపోయినా వాటిపై ఎవరూ ఎందుకు ప్రశ్నించడం లేదని అన్నారు. తన ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్న కిషన్‌రెడ్డి ముందుగా వీటికి సమాధాని చెప్పాలని నిలదీశారు. ఎన్నికల హామీలు అమలు కాలేదనే కారణంతో ప్రధాని మోదీ తన పదవికి రాజీనామా చేయడానికి సిద్ధపడితే, తాను కూడా తన కేబినెట్‌ను రద్దు చేసేందుకు సిద్ధంగా ఉన్నానని సీఎం స్పష్టం చేశారు.





## శ్రీ శ్రీ శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుని విగ్రహ స్థాపన ప్రథమ వార్షికోత్సవం

కుత్బుల్లాపూర్, జూన్ 15 (వార్త వేదిక సూర్య):

కుత్బుల్లాపూర్,నియోజకవర్గం సూరారం 129 డివిజన్ పరిధిలో ని విశ్వకర్మ కాలనీలో శ్రీ విరాట్ విశ్వబ్రాహ్మణ సేవా సంఘము అధ్యక్షులు పొలిగారం కృష్ణమాచారి కార్యనిర్వాహక అధ్యక్షులు కమ్మరి లక్ష్మణా చారి ఆధ్వర్యంలో శ్రీ శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుని విగ్రహ స్థాపన ప్రథమ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమం దిగ్విజయంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక శాఖ బోర్డ్ మెంబెర్ దరువు అంజన్న, కాలనీ ప్రసిడెంట్ కె.శ్రీనివాస్‌రెడ్డి, ఇ.నరసింహ, జీవన్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఆలూరి శేషచారి, వై.వి.సుబ్బయ్య, నూకరాజు, వేణు చారి, ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులు వెంకటేష్ చారి, శివా చారి, పురుషోత్తం చారి, రామాచారి, సోమాచారి, యాదగిరి చారి, కిషోర్ చారి, మోహన్ చారి, దత్తు చారి, బ్రహ్మచారి, చంద్రకాంత్ చారి, శ్రీధర్ చారి, భాస్కర్ చారి,శేఖర్ చారి,పెంటా చారి, సిద్దయ్య చారి, గణేష్ చారి కాలనీవాసులు, మహిళా మణులు పాల్గొన్నారు. అన్నప్రసాద వితరణ దాతలు కోలా వెంకటనారాయణ కుటుంబం, శీలం వెంకటప్రసాద్, శీలం శివా కుటుంబ సభ్యులు.



## ఘనంగా మందలపు సాయిబాబు చౌదరి జన్మదిన వేడుకలు

కూకట్‌పల్లి, జూన్ 15 (వార్త వేదిక సూర్య):

కూకట్‌పల్లి నియోజకవర్గం, కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రజామనిషి, సామాజిక సేవకులు మందలపు సాయిబాబు చౌదరి 51వ జన్మదిన వేడుకలు ఆయన అభిమానులు, అనుచరులు, మిత్రులు, స్థానిక ప్రజల సమక్షంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో కేక్ కట్ చేసి, పుష్పగుచ్ఛాలు, గజమాలలతో సన్మానించారు. బాణాసంచా కాల్చి, నినాదాలతో జన్మదిన వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ మందలపు సాయిబాబు చౌదరి గత 25 సంవత్సరాలుగా ప్రజల మధ్య ఉంటూ ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. కరోనా కాలంలో నిత్యావసర సరుకుల పంపిణీ, వరదలు, ఇతర ప్రకృతి విపత్తుల సమయంలో సహాయక చర్యలు, పేదలకు వైద్య సహాయం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, బండి రమేష్ మందలపు సాయిబాబు చౌదరికి బొకే అందజేసి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.




## ఘనంగా జగద్గిరిగుట్ట సీఐ జన్మదిన వేడుకలు

కుత్బుల్లాపూర్, జూన్ 15 (వార్త వేదిక సూర్య):

జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. జన్మదినం సందర్భంగా పాత్రికేయుడు పంతం వెంకటేష్, ప్రగతి నగర్ వన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మాచర్ల విష్ణు, ప్రధాన కార్యదర్శి రఘుగౌడ్ సీఐ వెంకటేశును శాలువాతో సత్కరించి, పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

# తెలంగాణ ఏర్పాటును కాదు.. విభజన తీరునే వ్యతిరేకించాం

న్యూఢిల్లీ, జూన్ 15 (వార్త వేదిక సూర్య):

జనసేన ప్రారంభించినప్పుడు దేశ సమగ్రత, శ్రేయస్సు తప్ప.. తనకు ఏ ఆలోచనా లేదని ఆ పార్టీ అధ్యక్షుడు, డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ అన్నారు. పార్టీ స్థాపించినప్పుడు అధికారం వస్తుందో, రాదో కూడా తెలియదన్నారు. 'జాతీయ సమగ్రత కోసం సేన ప్రస్థానం' పేరిట దిల్లీలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. పార్టీ స్థాపించి 12 ఏళ్లు పూర్తయిందని, ఈ ప్రయాణంలో చాలా పోరాటాలు చేశామని, పరాజయాలు ఎదుర్కొన్నామని చెప్పారు.మారుతున్న సామాజిక, రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా 7 ప్రాథమిక సూత్రాలను వదల్లేదు. నిర్దిష్ట ఆచరణాత్మక విధానంతో 21 ఎమ్మెల్యే స్థానాలు, 3 ఎంపీ స్థానాలను సాధించాం. లక్ష మంది సభ్యత్వంతో ప్రారంభమైన పార్టీకి.. 20 లక్షలకుపైగా సభ్యత్వాలు వచ్చాయి. ఇటీవల కాలంలో అన్ని ప్రాంతాల నుంచి వేల మంది పార్టీలో చేరుతున్నారు. పార్టీ ప్రయోజనాల కంటే.. దేశ సమగ్రతకు తొలి ప్రాధాన్యం ఇస్తున్నాం. దేశ స్ఫూర్తిని కాపాడుకోవడం ఒక రోజుతో అయ్యే పని కాదు. దేశ స్ఫూర్తిని ప్రతితరం ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ఏనాడూ జనసేన అడ్డు చెప్పలేదని పవన్ మరోమారు స్పష్టం చేశారు. 2014లో ఏపీని విభజించిన తీరును చూసి మాత్రమే ఆవేదన వ్యక్తం చేశాం. విభజన విషయంలో కాంగ్రెస్ వ్యవహరించిన తీరు.. అసంతృప్తిని, అశాంతిని సృష్టించింది. అప్పటి నుంచి ఇప్పటికీ వారి ధోరణి మారలేదు. జనసేన సభకు అనుమతివ్వకుండా అడ్డుకోవడమే అందుకు ఉదాహరణ. దిల్లీ మెడలు వంచుతాం.. తడాఖా చూపిస్తామంటూ చాలామంది పెద్దలు మాటలు చెబుతారు. వాస్తవానికి అలాంటి నేతలు దిల్లీకి రాగానే వెనక్కి తగ్గుతారు. చాలాసార్లు మనకు మనం తక్కువగా అంచనా వేసుకుంటాం. ప్రతి వ్యక్తి కూడా సమాజంలో మార్పు తీసుకురావొచ్చు. ఈ మధ్య కాక్రోచ్ పార్టీ ఎలా పుట్టుకొచ్చిందో చూస్తున్నాం. కాక్రోచ్ పార్టీని చూస్తే.. చలిచీమల పద్యం గుర్తుకొచ్చింది. చలిచీమలు కూడా బలమైన పామును చంపేస్తాయని పవన్ అన్నారు. ఈ సమావేశంలో మొత్తం ఐదు కీలక తీర్మానాలని ఆమోదించారు. పార్టీ సిద్ధాంతాలు, దేశ అభివృద్ధి దృష్టికోణం, ప్రజాస్వామ్య విలువలు, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లక్ష్యాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో 'వికసిత్ భారత్ ఆకాంక్షల నుంచి విజయాల వైపు' అనే తీర్మానాన్ని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, ఏపీ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రతిపాదించారు. ఈ తీర్మానం ప్రధానంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో గత 12 ఏళ్ల సుపరిపాలనను ప్రశంసిస్తూ, ఈ కాలాన్ని దేశ ప్రజాస్వామ్య వికాసంలో ఒక కీలక అధ్యాయంగా పేర్కొన్నారు. జనసేన పార్టీ 'నేషన్ ఫస్ట్' సిద్ధాంతాన్ని బలంగా విశ్వసిస్తుందని మొదటి తీర్మానంలో స్పష్టం చేశారు. దేశ సమగ్రత, ఐక్యత, జాతీయ దృక్పథం, ప్రతి పౌరునికి సమాన న్యాయం వంటి విలువలపై పార్టీకి అచంచలమైన నిబద్ధత ఉందని పేర్కొన్నారు. కులం, మతం, భాష, ప్రాంతాలకు అతీతంగా భారతదేశ వైవిధ్యంలో ఏకత్వమే దేశ బలమని ఈ సమావేశంలో అభిప్రాయపడ్డారు. మడో తీర్మానంగా 'సంక్షోభం నుంచి నమ్మకం వైపు.. ఆంధ్రప్రదేశ్‌లో రెండేళ్ల పునర్నిర్మాణం, సంక్షేమం, అభివృద్ధి' అనే అంశాన్ని ప్రవేశ పెట్టారు. రాష్ట్ర అభివృద్ధి, పాలనా సంస్కరణలు, సంక్షేమ కార్యక్రమాలపై పార్టీ భవిష్యత్తు దిశను ఈ తీర్మానం వివరించింది. నాలుగో తీర్మానంగా 'జన సేన పుష్కరకాల ప్రస్థానం? త్యాగం, సేవ, ప్రజల నమ్మకం' అనే అంశాన్ని ఆమోదించారు. సామాజిక మార్పు, నైతిక రాజకీయాలు, సమాన అభివృద్ధి లక్ష్యాలతో ప్రారంభమైన జనసేన పార్టీ 12 ఏళ్ల ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్నందుకు నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. మొత్తం ఐదు తీర్మానాల ద్వారా జనసేన పార్టీ తన రాజకీయ సిద్ధాంతాలను, అభివృద్ధి దృక్పథాన్ని, దేశ సమైక్యత పై నిబద్ధతను మరింత స్పష్టంగా ప్రకటించినట్లు సమావేశంలో నాయకులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్‌తో పాటు కేరళ, కర్నాటక, తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల నుంచి వచ్చిన పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక'తో ప్రజలకు చేరువయ్యాం

హైదరాబాద్, జూన్ 15 (వార్త వేదిక సూర్య):

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో చేపట్టిన కార్యక్రమాలను కొన్ని విభాగాలు ఆశించినంతగా చెప్పుకోలేక పోయాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. వెంటనే అన్ని శాఖలు తాము చేపట్టిన కార్యక్రమాలకు తగినంత ప్రచారం కల్పించాలని సూచించారు. సంబంధిత ఉన్నతాధికారులు ఆ బాధ్యతలు తీసుకోవాలని ఆదేశించారు. విడియా, డిజిటల్ విడియా ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలకు తాము చేసిన మంచి పనులు చెప్పుకోవాలని అధికారులకు సూచించారు. వివిధ స్థాయిల్లో జరిగిన కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, ప్రజల నుంచి వచ్చిన ఫీడ్ బ్యాక్ను నమోదు చేయాలని, గ్రామాల్లో వచ్చిన సమస్యలను కూడా ఆయా శాఖలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ మడు నెలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, చేసిన శంకుస్థాపనలు, ఆస్తుల వివరాలన్నీ నమోదు చేయాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మార్చి 16 నుంచి జూన్ 12 వరకు చేపట్టిన ప్రజా పాలన‘ప్రగతి ప్రణాళిక కార్యక్రమంతో ప్రజా ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువైందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. 9 రోజుల పాటు రాష్ట్రమంతటా జరిగిన కార్యక్రమాలపై సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి సవిక్ష సమావేశం నిర్వహించారు. విభాగాల వారీగా చేపట్టిన కార్యక్రమాలు, వాటి ద్వారా వచ్చిన ఫలితాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా అన్ని విభాగాలు తాము జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు చేపట్టిన కార్యక్రమాల వివరాల నివేదికలను సమర్పించాయి. 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో చురుగ్గా పాల్గొన్న విభాగాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు. ప్రధాన కార్యదర్శుల నుంచి జిల్లా కలెక్టర్ వరకు అన్ని విభాగాల ఉన్నతాధికారులు ప్రతినెలా క్షేత్రస్థాయికి వెళ్లాలని గతంలోనే ఆదేశించిన విషయాన్ని గుర్తు చేశారు. క్షేత్రస్థాయి పర్యటనలకు వెళ్లని అధికారులు, జిల్లా కలెక్టర్లపై తనకు నివేదిక ఇవ్వాలని చీఫ్ సెక్రటరీని సీఎం ఆదేశించారు. వారిపై క్రమశిక్షణా ఉల్లంఘన చర్యలు ఎందుకు తీసుకోకూడదో.. వెంటనే వివరణ కోరాలని చెప్పారు. ప్రభుత్వ ఆదేశాలను పాటించని అధికారులను ఉపేక్షించవద్దని హెచ్చరించారు. ఇప్పటికీ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ భవనాలు లేని గ్రామాలుంటే.. వెంటనే ఆ జాబితాను సిద్ధం చేయాలని పంచాయతీరాజ్ అధికారులను సీఎం ఆదేశించారు. అక్కడ కొత్తగా గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలను కూడా చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేసుకోవాలన్నారు. అన్ని పాఠశాలల భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. విద్యా, వైద్య విభాగాల్లో అన్ని స్థాయిల్లో ఫేషియల్ రికగ్నిషన్ విధానం అమలు చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పాఠశాలల నుంచి కాలేజీల వరకు, పీహెచ్‌సీ నుంచి ఉస్మానియా, గాంధీ ఆసుపత్రి వరకు ఉద్యోగులందరికీ ఇదే అటెండన్స్ విధానం పాటించాలన్నారు. రాష్ట్రస్థాయిలో 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై సవిక్ష నిర్వహించినట్లే.. జిల్లాల వారీగా వెంటనే ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై వెంటనే సవిక్ష జరపాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సవిక్షలకు రాష్ట్ర స్థాయి నుంచి ప్రతి జిల్లాకో సీనియర్ ఐఏఎస్ అధికారిని స్పెషల్ ఆఫీసర్ గా నియమించి, ఆ జిల్లాకు పంపించాలని చెప్పారు. స్పెషలాఫీసర్ ఆ జిల్లా కలెక్టర్ కలిసి అన్ని విభాగాల్లో 99 రోజుల పాటు జరిగిన ప్రత్యేక కార్యక్రమాలు, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, వివిధ పథకాలపై వచ్చిన స్పందనలన్నింటినీ సవిక్షించాలని ఆదేశించారు. జిల్లాల వారీగా ఈ ప్రగతి నివేదికలను విడుదల చేయాలని చెప్పారు. జిల్లాలతో పాటు నియోజకవర్గాలు, మండలాలు, గ్రామాల వారీగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అందుకున్న లబ్దిదారులు, ప్రజా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వీటిని డ్యాష్ బోర్డులో అందుబాటులో ఉంచాలని చెప్పారు. తాను ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత జిల్లాల పర్యటనలు, ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై సీఎం అధికారులను ఆరా తీశారు. నియోజకవర్గాల వారీగా ముఖ్యమంత్రి హామీల పురోగతిపై నివేదిక ఇవ్వాలని ప్లానింగ్ విభాగాన్ని ఆదేశించారు.Sజ్యసభ ఎంపీ వేంనరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ సీవీ ఆనంద్, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రితో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ఏపీలో పెట్టుబడులు పెట్టండి

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. లాజిస్టిక్స్ వ్యయం తగ్గించేందుకు ప్రణాళికతో పనిచేస్తున్నామన్నారు. హార్టికల్చర్‌పై లక్ష కోట్లు ఇన్వెస్ట్ చేయబోతున్నామని.. ఆక్వాకల్చర్‌లో నంబర్ 1గా ఉన్నామని వివరించారు. సింగపూర్ పర్యటనలో భాగంగా వివిధ ప్రముఖ సంస్థల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు వరుసగా సమావేశాలు నిర్వహించారు. ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ఆయా సంస్థల ప్రతినిధులకు సీఎం వివరించారు. తొలిరోజు పర్యటనలో భాగంగా వైసీహెచ్ లాజిస్టిక్స్ గ్రూప్ హెడ్ ఆఫ్ ఆపరేషన్స్ సునీల్ నంబియార్‌తో చంద్రబాబు భేటీ అయ్యారు. సప్లై చైన్, లాజిస్టిక్స్ పార్కుల ఏర్పాటుపై గ్రూప్‌తో చర్చలు జరిపారు. ఆటోమేటెడ్, అత్యాధునిక సాంకేతికతతో కూడిన భారీ సప్లై చైన్ సిటీని ఏపీలో నిర్మించే అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... ఆహార ఉత్పత్తులకు వాల్యూఎడిషన్ ద్వారా ఎగుమతులకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఏపీలో అపార అవకాశాలు ఉన్నాయని... ప్రొడక్షన్‌లో కూడా పెట్టుబడులు పెట్టవచ్చన్నారు. 'ఏపీని సందర్శించండి... రాష్ట్రంలో ఉన్న పాలసీలు, అనుకూలతలు చూసి పెట్టుబడులు పెట్టండి' అంటూ సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. గూగుల్ క్లౌడ్ ఆసియా‘పసిఫిక్ రీజియన్ అధ్యక్షుడు కరణ్ బజ్వాతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అతిపెద్ద ఏఐ, డేటా సెంటర్, డిజిటల్ మౌలిక సదుపాయాల కేంద్రంగా తీర్చిదిద్దే అంశాలపై ఇరువురి మధ్య చర్చకు వచ్చింది. ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, డిజిటల్ గవర్నెన్స్ రంగాల్లో గూగుల్ భాగస్వామ్యాన్ని మరింత విస్తరించేందుకు ప్రత్యేకంగా టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రభుత్వ సేవల్లో ఏఐ వినియోగంపై గూగుల్ క్లౌడ్ సహకారాన్ని సీఎం కోరారు. రియల్ టైమ్ గవర్నెన్స్ వ్యవస్థను మరింత శక్తిమంతం చేసేందుకు ఆధునిక క్లౌడ్ సాంకేతికతల వినియోగంపై చర్చించారు. ఏఐ, మెషిన్ లెర్నింగ్, క్లౌడ్ టెక్నాలజీలలో యువతకు భారీ స్థాయిలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ప్రతిపాదించారు. గూగుల్ క్లౌడ్‌తో కలిసి ఏఐ స్కిల్లింగ్, క్లౌడ్ సర్టిఫికేషన్ కార్యక్రమాలను విస్తరించాలని భావిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. విశ్వవిద్యాలయాలు, ఇంజినీరింగ్ కళాశాలల్లో ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్ కేంద్రాల ఏర్పాటుపై చర్చించారు. గ్రీన్ ఎనర్జీ రంగంలో రాష్ట్ర ప్రభుత్వ విజయాలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోన్న సంజీవని ప్రాజెక్టులో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు.

# మోగిన బడిగంటలు

(మొదటి పేజీ తరువాయి)



అల్పాహారాన్ని అందించనున్నారు. తొలి రోజే పాఠశాల ల్లో పుస్తకాలు, నోట్ పుస్తకాల పంపిణీకి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే అమావాస్య రోజు పాఠశాలలు రీఓపెన్ కావ డంతో మొదటి రోజు హాజరు శాతం భారీగా తగ్గింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని స్కూళ్లలో చాలా తక్కువ మంది విద్యార్థులపై హాజరయ్యారు. కొన్ని చోట్ల పదుల సంఖ్యలోనే విద్యార్థులు హాజరవ్వగా.. ఇక రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం గీతానగర్‌లో ని బాలికల పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని ఒక్కతే పా ఠశాలకు వచ్చింది. తోటి క్లాస్‌మేట్స్ ఎవరూ లేకపోవడంతో ఆ విద్యార్థిని ఒంటరిగానే క్లాస్ రూంలో కూర్చుంది. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఈ పునఃప్రారంభ తేదీ అమావాస్య రోజు రావడంతో కొందరు అశుభంగా భావి స్తున్నారు. ఈ రోజున కొత్త పనులు, చదువులు ప్రారంభించ దం మంచిది కాదని తల్లిదండ్రులు భావిస్తున్నారు. తెల్లవారి పంపుదామంటే మంగళవారం అవుతుండడంతో ఈ రెండు రోజులు పిల్లలను ఇంటి వద్దే ఉంచాలని వారు ఆలోచిస్తున్నా రు. దీంతో ఈ రోజుల్లో విద్యార్థుల హాజరు తగ్గే అవకాశం ఉం ది. కొన్ని ప్రైవేట్ స్కూళ్లు ముందుగానే అమావాస్యను ఆలో చించి ఈ నెల 17న బుధవారం, 19న శుక్రవారం ప్రారంభించేందుకు నిర్ణయించాయి.

### 'బ్రేక్‌ఫాస్ట్ విత్ మిల్క్' పథకం ప్రారంభించిన మంత్రి పొన్నం

తెలంగాణ వ్యాప్తంగా 'బ్రేక్‌ఫాస్ట్ విత్ మిల్క్' పథకం ప్రారంభమైంది. సోమవారం ఉదయం రాజ్‌భవన్ ప్రభుత్వ పాఠశాలలో అల్పాహారం పథకాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేసిన మంత్రి.. వా రికి పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నా ణ్యత ప్రమాణాలతో బ్రేక్‌ఫాస్ట్ అందిస్తున్న ప్రభుత్వానికి ధన్య వాదాలు తెలియజేశారు. ప్రభుత్వ విద్యను ప్రోత్సహించే విధం గా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యా ర్థులకు పౌష్టికాహారం అందేలా ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చిన ట్లు చెప్పారు. వారంలో 6 రోజులు మంచి బ్రేక్‌ఫాస్ట్ పాలు, రా గి జావాను అందిస్తున్నామని.. దాదాపు రూ.800 కోట్ల వ్య యంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. విద్యార్థు లను ప్రైవేట్ స్కూళ్ల నుంచి ప్రభుత్వ స్కూళ్లకు పంపించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వెల్లడించారు. ప్రభుత్వ స్కూల్లో చదివితేనే ప్రభుత్వ పథకాలు అందుతాయనే రోజులు రానున్నాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రభుత్వ పథకాలు కావాలి కానీ ప్రభుత్వ ఆసుపత్రులు, స్కూల్ వద్దు అనే భావన ఉందన్నారు. దాన్ని తొలగించేలా ప్రభుత్వం కసర త్తు చేస్తోందన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందు కు రూ.800 కోట్లతో ఈ పథకాన్ని ప్రారంభించినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, కలెక్టర్ ప్రియాంక పాల్గొన్నారు.

# వర్షాలపై హైడ్రా అప్రమత్తం

- షాబాద్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆకస్మిక పర్యటన
- నీటి నిల్వల నివారణకు యుద్ధప్రాతిపదికన చర్యలు
- ప్రజలకు ఇబ్బందులు కలగనీయొద్దని ఆదేశాలు

రాజేంద్రనగర్, జూన్ 15 (వార్త వేదిక సూర్య):

రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేప థ్యంలో శంషాబాద్ జీహెచ్‌ఎంసీ సర్కిల్–18 పరిధిలో పరిస్థితులను సమీక్షించేందుకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ సోమవారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. శంషాబాద్ జోన్ జోనల్ కమిషనర్ కె. చంద్రకళ తో కలిసి పలు లోతట్టు ప్రాంతాలు, నీటి నిల్వలు ఏర్పడే ప్రాంతాలను సందర్శించి పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జీహెచ్‌ఎంసీ, ఇరిగేషన్, ట్రాఫిక్ పోలీసు, లా అండ్ ఆర్డర్ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులతో కలిసి వర్షపు నీటి ప్రవాహం, డ్రైనేజీ వ్యవస్థ పనితీరు, నీటి ముంపు ప్రాంతాల పరిస్థితులపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా వర్షపు నీరు నిల్వ ఉండటం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకుని, సమస్యాత్మక ప్రాంతాల్లో వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నీటి నిల్వలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, మోటార్ల ద్వారా నీటిని తొలగించడం, డ్రైనేజీలను శుభ్రపరచడం, వర్షపు నీటి ప్రవాహానికి అడ్డంకులను తొలగించడం వంటి చర్యలను వేగవంతం



చేయాలని సూచించారు. ప్రజల ప్రాణ, ఆస్తి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఎక్కడైనా అత్యవసర పరిస్థితులు తలెత్తితే వెంటనే స్పందించేలా యంత్రాంగం సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు.అలాగే ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే ప్రాంతాల్లో పోలీసు శాఖతో సమన్వయం చేసుకుని ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయాలని, వర్షాల కారణంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేయడంతో పాటు, అవసరమైతే సహాయక చర్యలు చేపట్టేందుకు సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తప్పవని హైడ్రా కమిషనర్ హెచ్చరించారు. వర్షాకాలం ముగిసే వరకు అప్రమత్తంగా ఉండి, ప్రతి ఫిర్యాదుపై తక్షణ స్పందన ఇవ్వాలని సంబంధిత అధికారులకు సూచించారు.




# ప్రైవేట్ పాఠశాలల అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

**- ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి**

**- అధికారులకు వినతిపత్రం అందజేసిన కామన్ ప్లాట్‌ఫామ్ ప్రతినిధులు**

రాజేంద్రనగర్, జూన్ 15 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్, శంషాబాద్, గండిపేట మండలాల పరిధిలోని ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల వసూళ్లు, విద్యాహక్కు చట్టం (ఆర్‌టీఈ) అమలులో లోపాలు, విద్యార్థుల భద్రతా సమస్యలు, అగ్నిమాపక భద్రతా నిబంధనల ఉల్లంఘనలపై సమగ్ర తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని కామన్ ప్లాట్‌ఫామ్ ప్రతినిధులు క్రాంతి వర్మ, శ్రీకాంత్ కోరారు. ఈ మేరకు సోమవారం రాజేంద్రనగర్ మండల విద్యాశాఖ అధికారి శంకర్ రాథోడ్, గండిపేట మండల విద్యాశాఖ అధికారి నిరంజన్‌కు వినతిపత్రం అందజేశారు. అలాగే జిల్లా కలెక్టర్‌కు ఈ అంశాలపై ఈ-మెయిల్ ద్వారా ఫిర్యాదు పంపినట్లు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు, డొనేషన్లు, పుస్తకాలు, యూనిఫార్ములు తదితర పేర్లతో తల్లిదండ్రులపై అదనపు భారం మోపుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఫీజుల నియంత్రణ చట్టం ప్రకారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘిస్తున్న యాజమా న్యాలపై చర్యలు తీసుకోవాలని



కోరారు. అలాగే విద్యాహక్కు చట్టం ప్రకారం పేద విద్యార్థులకు కేటాయించాల్సిన 25 శాతం ఉచిత సీట్ల అమలు సక్రమంగా జరగడం లేదని, అడ్మిషన్ల సమయంలో విరాళాలు డిమాండ్ చేయడం, ఆర్‌టీఈ కోటా విద్యార్థులపై వివక్ష చూపుతున్నారనే ఆరోపణలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల భద్రత కోసం ప్రతి పాఠశాలలో సీసీ కెమెరాలు, భద్రతా సిబ్బంది, పోలీసు వెరిఫికేషన్ పొందిన వాహన సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పోక్సో చట్టం నిబంధనలను కచ్చితంగా అమలు చేయడంతో పాటు పాఠశాల వాహనాల డ్రైవర్లకు తరచూ డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించాలని సూచించారు.

అగ్నిమాపక భద్రత, మౌలిక సదుపాయాలు, అర్హత కలిగిన ఉపాధ్యాయుల నియామకం, బాలల రక్షణపై సిబ్బందికి శిక్షణ, ఆట స్థలాలు, పరిశుభ్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే విద్యా రంగంలో శాశ్వత పరిష్కారమని పేర్కొన్న వారు, డిజిటల్ బోర్డులు, మెరుగైన మౌలిక సదుపాయాలు, నాణ్యమైన విద్య, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, కెరీర్ మార్గదర్శకత్వం వంటి అంశాలను విస్తరించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించేలా విస్తృత ప్రచారం చేపట్టి అడ్మిషన్లు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.



# ఆర్యవైశ్య ఆధ్వర్యంలో అన్న ప్రసాదం

చౌటుప్పల్ వార్తావేదిక సూర్య

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమావాస్య రోజున అన్న ప్రసాదం పంపిణీ సోమవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పట్టణంలో చౌటుప్పల్ చిన్న కొండూరు చౌరస్తా వద్ద అన్న ప్రసాదం పంపిణీ చేయడం చేశారు. చౌటుప్పల్ మండల్ ఆర్య సంఘం గౌరవ అధ్యక్షులు మంచి కంటి భాస్కర్ చేతుల మీదుగా అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంచి కంటి భాస్కర్ గుప్తా మాట్లాడుతూ తన చేతుల మీదుగా అన్నప్రసాద్ పంపిణీ చేయడం తమ పూర్వజన్మ సుకృతమని మరియు తనకు ఎంతో సంతోషంగా ఉ ందని అన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు రామ్ శెట్టి చంద్రశేఖర్ గుప్తా తడకమళ్ళ శ్రీనివాస్ గుప్తా దాచేపల్లి విజయ్ తాడిశెట్టి వెంకటేశ్వర్లు నీలా రమేష్ నీల సత్యనారాయణ ఊర కృష్ణమూర్తి వీరమల్ల కేశవులు గుండ్ల జనార్ధన్ శోభన్ బాబు సముద్రాల శ్రీనివాస్ గజ్జల దామోదర్ తదితరులు పాల్గొన్నారు

# బస్తీ సమస్యలపై తోకల శ్రీనివాస్ రెడ్డి పర్యటన

రాజేంద్రనగర్ జూన్ 15 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని లక్ష్మీగూడా హౌసింగ్ బోర్డు బృందావన్ కాలనీలో స్థానికుల విజ్ఞప్తి మేరకు బస్తీలో నెలకొన్న సమస్యలను పరిశీలించేందుకు నియోజకవర్గ ఇన్‌చార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి బస్తీ నాయకులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, పైప్‌లైన్ల మరమ్మతులు, నూతన సీసీ రోడ్ల నిర్మాణం, ప్యాచ్‌వర్క్ పనులు, ఎలక్ట్రిక్ కేబుల్ లైన్లు, నూతన విద్యుత్ స్తంభాలు, వీధి దీపాల ఏర్పాటు వంటి పలు సమస్యలను పరిశీలించి స్థానిక ప్రజల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను విన్న అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడిన తోకల శ్రీనివాస్ రెడ్డి డ్రైనేజీ వ్యవస్థ పనులు, డ్యామేజ్ అయిన పైప్‌లైన్ల మరమ్మతులు, మ్యాన్‌హోల్ కవర్ల ఏర్పాటు, నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను వీలైనంత త్వరగా ప్రారంభించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అదేవిధంగా స్థానిక నాయకులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మాజీ డివిజన్ అధ్యక్షుడు అడికె జనార్ధన్, కాలనీ అధ్యక్షుడు అడికె శివ, మన్మోహన్ రెడ్డి, శంకర్ రెడ్డి, అరుణ్ రాజ్, రాధాకృష్ణ, కనికర్ల కృష్ణ, పవన్ లద్ధ, మధుకర్, ఆనంద్ యాదవ్, వినోద్ శర్మ, లల్లి సింగ్, ముత్తుకూరు అశోక్, రాజేష్ జా, రాహుల్ సింగ్ ఠాగూర్, నారాయ ణరావు, సత్యం, నిర్మల్, కిరణ్, శివచరణ్, కృష్ణ నాయక్, లాలూ నాయక్, మూర్తి, భీమ్రావు, విట్టల్ చారి, నరేందర్‌తో పాటు పార్వతమ్మ, కవిత, రేణుక, లక్ష్మి, నిషా, రుక్మిణి, సుమలత, అంజమ్మ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లక్ష్మీగూడా ప్రధాన రహదారి దుస్థితిపై జోనల్ కమిషనర్‌కు వినతి : అసోసియేషన్ అధ్యక్షుడు ఆడికే మహేందర్

రాజేంద్రనగర్, జూన్ 15 ( వార్త వేదిక సూర్య ) :

లక్ష్మీగూడా మల్లికార్జున నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధుల బృందం సోమవారం రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ ఎస్. శ్రీనివాస్ రెడ్డి ని కలిసి లక్ష్మీగూడా ప్రాంతంలోని ప్రధాన రహదారి సమస్యలపై వినతిపత్రం సమర్పించింది. అసోసియేషన్ అధ్యక్షుడు ఆడికే మహేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో, 2026 ఫిబ్రవరి 19న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా లక్ష్మీ సంగం సమీపం నుంచి సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.27.20 లక్షలతో శంకుస్థాపన జరిగినప్పటికీ, నాలుగు నెలలు గడిచినా పనులు ప్రారంభం కాలేదని ప్రతినిధులు వివరించారు. అలాగే లక్ష్మీగూడా నుంచి మల్లికార్జున నగర్, కాటేదాన్, పద్మశాలిపురం ప్రాంతాలకు వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా గుంతలమయమైందని, రోడ్డు నిండా మురుగు నీరు నిల్వ ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేకపోవడంతో జోనల్ కమిషనర్‌ను ఆశ్రయించినట్లుతెలిపారు. వినతిపత్రాన్ని స్వీకరించిన జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి వెంటనే స్పందించి, సమస్యను పరిష్కరిం చేందుకు సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకో వాలని ఆదేశించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహేందర్ సింగ్, ఆంజనేయులు, కిషన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# నేరడ-గాదిరెడ్డిపల్లె అనుసంధాన బ్రిడ్జి నిర్మాణానికి రైతుల గళం




**-100 మందికి పైగా రైతులతో కలెక్టరేట్‌కు కాసోజు శంకరాచారి నేతృత్వంలో భారీ ర్యాలీ**

**-రాకపోకల కష్టాలు.. వర్షాకాలం వస్తే గ్రామాలకు శాపమే**

**-రైతులు, విద్యార్థులు, గర్భిణీలు, వృద్ధుల అవస్థలకు ఇక ముగింపు పలకాలన్న డిమాండ్**

**-సానుకూలంగా స్పందించిన కలెక్టర్.. అధికారులకు వెంటనే ఆదేశాలు**

నల్గొండ టౌన్ జూన్ 15 వార్తా వేదిక సూర్య

"ప్రజల ప్రాణాల కంటే విలువైనది ఏముంది..? దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న మా బ్రిడ్జి కల ఎప్పుడు నెరవేరుతుంది..?" అంటూ నేరడ--గాదిరెడ్డిపల్లె గ్రామాల రైతులు, ప్రజలు సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి పరిష్కారం కాని సమస్యపై మరోసారి గళమెత్తిన ఇరు గ్రామాల ప్రజలు, రైతులు కాసోజు శంకరాచారి నాయకత్వంలో భారీ ర్యాలీగా కలెక్టరేట్‌కు చేరుకుని జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాసోజు శంకరాచారి మాట్లాడుతూ, నేరడ--గాదిరెడ్డిపల్లె గ్రామాల ప్రజలకు కనీస అనుసంధాన బ్రిడ్జి సౌకర్యం లేకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారినా, ప్రజాప్రతినిధులు మారినా, అధికారుల పర్యటనలు జరిగినా ప్రజల కష్టాలు మాత్రం మారలేదన్నారు. వర్షాకాలం ప్రారంభమైతే గ్రామాల మధ్య రాకపోకలు పూర్తిగా స్తంభించి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న ఈ ప్రాంత రైతులు తమ పొలాలకు వెళ్లాలన్నా, పండించిన పంటలను మార్కెట్‌కు తరలించాలన్నా నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. రహదారి లేక రైతుల శ్రమ వృథా అవుతుండగా, పంట దిగుబడులు వచ్చినా సరైన రవాణా సౌకర్యం లేక నష్టాలు చవిచూడాల్సి వస్తోందని పేర్కొన్నారు. అభివృద్ధి మాటల్లోనే మిగిలిపోయి, గ్రామీణ ప్రజల ప్రాథమిక అవసరాలు మాత్రం ఇప్పటికీ నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో పరిస్థితి మరింత దయనీయంగా మారుతోందన్నారు. గర్భిణీలు, అనారోగ్యంతో బాధపడుతున్న రోగులు, వృద్ధులను ఆసుపత్రులకు తరలించేందుకు ప్రత్యామ్నాయ మార్గాల కోసం గంటల తరబడి తిరగాల్సి వస్తోందని తెలిపారు. కొన్నిసార్లు ప్రాణాపాయ పరిస్థితులు కూడా ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతూ విద్యకు దూరమవుతున్న పరిస్థితులు నెలకొన్నాయని చెప్పారు. "ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడిన తర్వాత స్పందించడం కాదు.. ప్రమాదాలు జరగకముందే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి" అని రైతులు స్పష్టం చేశారు. నేరడ--గాదిరెడ్డిపల్లె మధ్య అనుసంధాన బ్రిడ్జి నిర్మాణం కేవలం ఒక అభివృద్ధి పనికాదని, వేలాది మంది ప్రజల జీవనాడిని కలిపే ప్రాజెక్ట్ అని పేర్కొన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే వ్యవసాయం, విద్య, వైద్యం, రవాణా రంగాల్లో గణనీయమైన మార్పులు చోటుచేసుకుంటాయని వివరించారు. రైతుల గోడును శ్రద్ధగా విన్న జిల్లా కలెక్టర్ సమస్యను అత్యంత ప్రాధాన్యంగా పరిగణించి సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసినట్లు కాసోజు శంకరాచారి తెలిపారు. ఆర్ అండ్ బి శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్‌తో పాటు ఇతర అధికారులను రైతుల సమక్షంలోనే స్థల పరిశీలన నిర్వహించి నివేదిక సమర్పించాలని ఆదేశించినట్లు వెల్లడించారు. సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు త్వరలోనే ప్రారంభమవుతాయని కలెక్టర్ భరోసా ఇచ్చారని తెలిపారు. కలెక్టర్ స్పందనపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న తమ పోరాటానికి ఫలితం దక్కే రోజు దగ్గరపడిందని ఆశాభావం వ్యక్తం చేశారు. అవసరమైతే మరింత పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టి బ్రిడ్జి నిర్మాణం సాధించుకుంటామని రైతులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మర్ల రాజ్యలక్ష్మి, ఆవుల సైదమ్మ, మంద యశోద, ఆవుల యాదమ్మ, ఆవుల కవిత, వల్లపు పద్మ, వల్లపు సుజాత, చిరుగోని సాలమ్మ, తీగల కృష్ణారావు, తీగల వెంకటరావు, రామగిరి వసంతరావు, మర్ల ఉమారెడ్డి, ఆవుల నరసింహ, ఆవుల శ్రీను, వల్లపు శ్రీశైలం, చిరుగోని మల్లేష్, కడారి శంకర్, వల్లపు వెంకన్నలతో పాటు గ్రామ నాయకులు మర్ల రామ్‌రెడ్డి, గంజి కృష్ణయ్య, సన్యాసిరావు, మంద వేణుగోపాల్‌రెడ్డి, ప్రిన్స్ రమేష్‌బాబు, మిరియాల మురళీకృష్ణ, గంజి గోవర్ధన్, వీరమల్ల అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అధిక జ్యేష్ఠమాస సోమవత్తి అమావాస్య సందర్భంగా అన్నప్రసాద వితరణ

రాజేంద్రనగర్, జూన్ 15 ( వార్త వేదిక సూర్య ) :

పవిత్రమైన, విశిష్టమైన అధిక జ్యేష్ఠమాస సోమవత్తి అమావాస్యను పురస్కరించుకుని మండువ ఫౌండేషన్ అధ్యక్షులు మండువ మధుసూదన్ శర్మ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం మణికొండ మర్రి చెట్టు సమీపంలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 100 మందికి అన్నప్రసాదాన్ని అందజేసి సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఇటువంటి ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, భక్తి భావాన్ని పెంపొందిస్తాయని నిర్వాహకులు తెలిపారు.

# ప్రభుత్వ బడిలో అడ్మిషన్ల పండుగ

**నాణ్యమైన విద్యపై పెరిగిన నమ్మకం**

**రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్**

రాజేంద్రనగర్, జూన్ 15 ( వార్త వేదిక సూర్య ) :




ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం రోజురోజుకూ పెరుగుతోందనడానికి పద్మశాలీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నమోదైన అడ్మిషన్ల స్పందనే నిదర్శనంగా నిలిచింది. పాఠశాల పునఃప్రారంభమైన తొలి రోజే 70 మంది విద్యార్థులు తమ తల్లిదం డ్రులతో కలిసి ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవడం విశేషం. రంగారెడ్డి జిల్లా పరిధిలోని ఈ పాఠశాలలో ప్రస్తుతం సుమారు 600 మంది విద్యార్థులు విద్యనభ్య సిస్తున్నారు. నాణ్యమైన విద్య, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధన, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాల కారణంగా తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల వైపు ఆసక్తి చూపుతున్నారని పాఠశాల వర్గాలు తెలిపాయి. అయితే విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ కేవలం 14 మంది ఉపాధ్యాయులతోనే బోధన కొనసాగుతుండటంతో ఉపాధ్యాయులపై అదనపు భారం పడుతోంది. ముఖ్యంగా గణితం, సాంఘిక శాస్త్రం వంటి కీలక సబ్జెక్టులకు ఒక్కొక్క ఉపాధ్యాయుడు మాత్రమే ఉండటంతో విద్యార్థులకు మరింత సమర్థవంతమైన బోధన అందించేందుకు అదనపు ఉపాధ్యాయుల నియామకం అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతున్నందునే తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించేందుకు ముందుకు వస్తున్నారని అన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల నియామకం చేపట్టి విద్యా ప్రమాణాలను మరింత పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సమాజంలోని ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అవసరమైన సిబ్బందిని అందిస్తే విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్య అందించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అడ్మిషన్ల కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం కిషన్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అల్కాపూర్ టౌన్‌షిప్ రోడ్ నెం.30 తవ్వకాలపై సమగ్ర విచారణ జరపాలి: బీఆర్ఎస్ డిమాండ్



రాజేంద్రనగర్,జూన్ 15 ( వార్త వేదిక సూర్య ) :

అల్కాపూర్ టౌన్‌షిప్‌లోని రోడ్ నెం.30 తవ్వకాల వ్యవహారంపై సమగ్ర, నిష్పాక్షిక విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. ప్రజా సమస్యల పర్యవేక్షణలో భాగంగా మణికొండ, నేక్నాంపూర్ డివిజన్ల బీఆర్ఎస్ నాయకులు ప్రాంతాన్ని సందర్శించి స్థానిక సమస్యలను పరిశీలించారు. రూ.1.85 కోట్ల అంచనా వ్యయంతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ పనికి పరిపాలనా అనుమతి లభించగా, రూ.99.43 లక్షలకు టెండర్ ఖరారైనట్లు మీడియా కథనాల్లో వెల్లడైందని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో రాజకీయ నాయకులు, సంబంధిత శాఖల అధికారులు, రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ల మధ్య జరిగిన లేఖా వ్యవహారాన్ని పారదర్శకంగా ప్రజల ముందుకు తీసుకురావాలని కోరారు.

11-05-2026న జారీ చేసిన వర్క్ ఆర్డర్‌లో ఈ పనిని వర్షపు నీటి కాలువ (స్టార్మ్ వాటర్ డ్రెయిన్)గా పేర్కొన్నప్పటికీ, భద్రతా చర్యలు లేకుండా లోతైన తవ్వకాలు చేపట్టి యూజీడీ లైన్లు, వర్షపు నీటి కాలువలు, తాగునీటి పైపులకు నష్టం కలిగించారని ఆరోపించారు. ఇప్పటికే డ్రైనేజ్ వ్యవస్థ ఉన్న ప్రాంతంలో మరో స్టార్మ్ వాటర్ డ్రెయిన్ అవసరం ఏమిటని, ఇది నిజంగా స్టార్మ్ వాటర్ డ్రెయిన్ పనైతే యూజీడీ లైన్‌కు ఎందుకు అనుసంధానం చేస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు.

ప్రజాధనంతో ఇటీవల నిర్మించిన రోడ్డును మళ్లీ తవ్వడంపై ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేస్తుంటే, కొందరు ఆర్‌డబ్ల్యూఏ ప్రతినిధులు, నాయకులు కాంట్రా క్టర్‌కు మద్దతు ఇవ్వడంపై అనుమానాలు వ్యక్తమవు తున్నాయని పేర్కొ న్నారు. గతంలో కూడా ఇలాంటి వ్యవహారాల్లో అక్రమాల ఆరోపణలు వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ సంద ర్భంగా జయశంకర్ పార్క్‌ను పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు పార్కులో విద్యుత్ దీపాలు పనిచేయకపోవడం, మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉండటం, పారిశుద్ధ్య నిర్వహణ నిర్లక్ష్యానికి గురికావడం, పార్కు వాచ్‌మన్‌కు నాలుగు నెలలుగా వేతనం చెల్లించకపోవడం వంటి సమ స్యలను ప్రస్తావిం చారు. ప్రజాధన దుర్వినియోగం, అక్రమాలు లేదా అవకతవకలు జరిగి ఉంటే బాధ్యులపై హోదా, రాజకీయ అను బంధాలతో సంబంధం లేకు ండా కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు సీతారాం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, షేక్ ఆరిఫ్, సుమనళిని, భాను చందర్, బొడ్డు శ్రీధర్, బిందు, శ్రీకర్ తదితరులు డిమాండ్ చేశారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
మంగళవారం
జూన్ 16, 2026
సంపుటి : 2 సంచిక : 27
Follow:

# ప్రభుత్వ బడిలో అడ్మిషన్ల పండుగ..




### పెరుగుతున్న ప్రజల నమ్మకం
### - మొదటి రోజే 70 అడ్మిషన్లు..
### పద్మశాలిపురం ప్రభుత్వ పాఠశాలకు తల్లిదండ్రుల క్యూ



రాజేంద్రనగర్, జూన్ 15 ( వార్త వేదిక సూర్య ) :
ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకం రోజురోజుకు పెరుగుతోందనడానికి పద్మశాలిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నమోదైన అడ్మిషన్లే నిదర్శనంగా నిలుస్తున్నాయి. పాఠశాల పునఃప్రారంభం తొలి రోజే 70 మంది విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవడం విశేషం.
సమీప ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు ఈ పాఠశాలలో చేరేందుకు ఆసక్తి చూపడం ప్రభుత్వ విద్యపై పెరుగుతున్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోంది. ప్రస్తుతం ఈ పాఠశాలలో సుమారు 600 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. అయితే విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ కేవలం 14 మంది ఉపాధ్యాయులతోనే బోధన కొనసాగుతోంది. దీంతో ఉపాధ్యాయులపై అదనపు పని భారం పడుతోంది. ముఖ్యంగా గణితం, సాంఘిక శాస్త్రం వంటి కీలక సబ్జెక్టులకు ఒక్కొక్క ఉపాధ్యా యుడు మాత్రమే ఉండటంతో విద్యార్థులకు మరింత నాణ్యమైన బోధన అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పాఠశాల వర్గాలు తెలిపాయి. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యా ప్రమాణాలు, సౌకర్యాలు అందుబాటులో ఉండటంతో తల్లిదండ్రులు పెద్దఎత్తున తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పిస్తున్నారని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా అదనపు ఉపాధ్యాయులను ప్రభుత్వం వెంటనే నియమించాలని వారు కోరుతున్నారు. ఈ అడ్మిషన్ల కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం కిషన్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ ప్రక్రియపై కాంగ్రెస్, బీఆర్ఎస్ ఆరోపణలు నిరాధారం
### బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు

రాజేంద్రనగర్, జూన్ 15 ( వార్త వేదిక సూర్య ) :
ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్ఐఆర్ ప్రక్రియను బీజేపీకి అనుకూలంగా నిర్వహిస్తున్నారంటూ ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ ప్రక్రియను భారత ఎన్నికల సంఘం తన రాజ్యాంగబద్ధమైన విధుల్లో భాగంగా చేపడుతోందని, దీనికి బీజేపీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ఏ రాజకీయ పార్టీకి అధికారాన్ని ప్రజల తీర్పే నిర్ణయిస్తుందని, ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ కాదని ఆయన అన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా నిరాధార ఆరోపణలు చేయడం మానుకుని ప్రజాస్వామ్య వ్యవస్థలను గౌరవించాలని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు సూచించారు. ఈ సమావేశంలో సుభాష్, ఆంటోని రెడ్డి, జయశ్రీ, పరిణీత, సోల్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## టీపీసీసీ అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ జూన్ 15 ( వార్త వేదిక సూర్య):-
హైదరాబాద్‌లోని వారి నివాసంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారిని దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాల అమలు, పార్టీ బలోపేతం, అలాగే దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఈ సందర్భంగా అభిప్రాయాలు పంచుకున్నారు. అలాగే దేవరకొండ నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రజల అవసరాలకు అనుగుణంగా చేపట్టాల్సిన చర్యలపై కూడా చర్చ జరిగినట్లు ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తెలిపారు. ఈ భేటీ కాంగ్రెస్ పార్టీ మరియు ప్రజా సేవకు సంబంధించిన పలు కీలక అంశాలపై పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నట్లు పేర్కొన్నారు

## బాబుల్ రెడ్డి నగర్‌లో రూ.8 లక్షల సీవరేజ్ పైప్‌లైన్ పనులకు శ్రీకారం



### - కాటేదాన్ డివిజన్ అభివృద్ధిపై ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ప్రత్యేక దృష్టి

రాజేంద్రనగర్, జూన్ 15 ( వార్త వేదిక సూర్య ) :
రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ముందుకు సాగుతున్నారని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ఆదేశాల మేరకు బాబుల్ రెడ్డి నగర్‌లో రూ. 8 లక్షల వ్యయంతో సీవరేజ్ పైప్‌లైన్ నిర్మాణ పనులను సోమవారం ప్రారంభించారు. ఈ పైప్‌లైన్‌ను శ్రీ పోచమ్మ దేవాలయం నుంచి పోతరాజు మల్లేష్ ఇంటి వరకు ఏర్పాటు చేయనున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కొత్తగా ఏర్పడిన కాటేదాన్ డివిజన్ అభివృద్ధిపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. బాబుల్ రెడ్డి నగర్‌లోని నర్సాబాయి కుంట ప్రాంతంలో అందమైన పార్కు ఏర్పాటుకు ఇప్పటికే వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి అవసరమైన అనుమతుల ప్రక్రియ చేపట్టినట్లు వెల్లడించారు. త్వరలోనే పార్కు నిర్మాణానికి శంకుస్థాపన జరగనున్నట్లు తెలిపారు. ఈ పార్కు ద్వారా బాబుల్ రెడ్డి నగర్, మార్కండేయ నగర్, సాయిబాబా నగర్, రామకృష్ణ హిల్స్, బృందావన్ కాలనీ, ఆదర్శ్ నగర్ (వడ్డార బస్తీ), టాటా నగర్ ప్రాంతాలకు చెందిన సుమారు 15 వేల మంది ప్రజలకు ప్రయోజనం చేకూరనుందని పేర్కొన్నారు. అలాగే డ్రైనేజీ, కృష్ణా తాగునీటి సరఫరా, వీధి దీపాలు తదితర మౌలిక వసతుల అభివృద్ధి పనులు కూడా కొనసాగుతున్నాయని చెప్పారు. ఇటీవల వర్షాల నేపథ్యంలో కొన్ని ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండడాన్ని కారణంగా చూపుతూ ఎమ్మెల్యేపై విమర్శలు చేయడం తగదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే నిరంతరం కృషి చేస్తున్నారని, అభివృద్ధి కార్యక్రమాలను గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ మాజీ వార్డు సభ్యుడు సోమ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ధనంజయ్, ప్రేమ్ గౌడ్, సరికొండ వెంకటేష్, ఫహీమ్, లక్ష్మారెడ్డి, పల్లపు జగన్, పోతరాజు మల్లేష్, ఓరుగంటి మల్లేష్, కోట పవన్, జేసీబీ ప్రకాష్, శివ్వ యాదయ్య తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమావాస్య సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఘనంగా శ్రీ లక్ష్మి గణపతి హవనం

రాజేంద్రనగర్, జూన్ 15 ( వార్త వేదిక సూర్య ) :



అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం ఉదయం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రీ లక్ష్మి గణపతి హవణం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం 7:30 గంటలకు ప్రారంభమైన ఈ హవణంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ లక్ష్మి గణపతి మహాస్వామి ఆశీస్సులు పొందారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి నెల అమావాస్య రోజున నిర్వహించే ఈ హవణ కార్యక్రమం భక్తుల ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తోందని నిర్వాహకులు తెలిపారు. ప్రత్యేక పూజలు, హోమ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ సోమ శ్రీనివాస్ గుప్తా, వర్కింగ్ ప్రెసిడెంట్ అర్థం శ్రీనివాసులు గుప్తా, కన్వీనర్ పానుగంటి శేఖర్ గుప్తా, అదనపు కార్యదర్శి గుడిపల్లి శేఖర్ గుప్తా, అదనపు కోశాధికారి సోమ అశోక్ గుప్తా, పూరి శ్రీనివాస్ గుప్తా, పొదుపు సంఘం డైరెక్టర్లు ఓరుగంటి మల్లేష్ గుప్తా, గంగోలు వెంకటేశం గుప్తా, ఆర్యవైశ్య మండల సంఘం అధ్యక్షుడు వనమాల సురేష్ గుప్తా, జే. సంపత్ గుప్తా, చిగుళ్లపల్లి సత్యనారాయణ గుప్తా, ఆలంపల్లి సురేష్ గుప్తా, కుంచం పాండు గుప్తా, గజ్జల మురళి కాశీనాథం, అతునూరి సంతోష్, పారేపల్లి నరసింహ గుప్తాతో పాటు ఆలయ ప్రధాన అర్చకులు ప్రశాంత్ పంతులు, వినయ్ పంతులు తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయుని నిర్లక్ష్యంతో విద్యార్థికి విద్యుత్ షాక్

### -ఉపాధ్యాయుని సస్పెండ్ చేయాలి
### -బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ



దేవరకొండ జూన్ 15 (వార్తా వేదిక సూర్య):-
కొండమల్లెపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు శ్రీధర్ నిర్లక్ష్యం వల్ల విద్యార్థి నాంపల్లి మండలం బండ తిమ్మాపురం గ్రామానికి చెందిన రామ్ చరణ్ కు విద్యుత్ షాక్ కి గురి కావడం జరిగింది అని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు సోమవారం దేవరకొండ పట్టణంలోని సంజీవ ఆసుపత్రిలో విద్యుత్ షాక్ తో చికిత్స పొందుతున్న రామ్ చరణ్ బిఆర్ఎస్వీ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుని సస్పెండ్ చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు. రామ్ చరణ్ కి మెరుగైన వైద్యం అందించాలని ఆయన కోరారు. ఉపాధ్యాయుని, విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో విద్యార్థికి విద్యుత్ షాక్ రావడం జరిగింది అని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో పని చేయించ వద్దు అని ఆయన అన్నారు. ప్రభుత్వం నిబంధనలు పాటించక పోవడం వల్ల ఎలాంటి సంఘటనలు జరుగుతున్నాయి అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్వీ నాయకులు జమీర్ బాబా,అనిల్ తదితరులు పాల్గొన్నారు

## మతిస్థిమితం లేని వృద్ధురాలు మృతి

గట్టుప్పల.జూన్ 15.వార్త వేదిక సూర్య:



గట్టుప్పల మండల పరిధిలోని వెల్మకన్నే గ్రామ చెరువు ప్రాంతంలో మతి స్థిమితం లేని వృద్ధురాలు మృతి చెందింది. ఎస్ఐ సంజీవరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. గట్టుప్పలకు చెందిన మునుకుంట్ల ఈశ్వరమ్మ (73) గ్రామంతో పాటు చుట్టుపక్క గ్రామాలలో మతి స్థిమతం లేకుండా తిరుగుతూ జీవనం కొనసాగిస్తుండేది. వెల్మకన్నే గ్రామం నుంచి మండల కేంద్రానికి వచ్చే క్రమంలో వెల్మకన్నే గ్రామ చెరువు ప్రాంతంలో ఓ చెట్టు కింద నిద్రిస్తూ నిద్రలోనే అకాల మరణం చెందారు. గమనించిన చుట్టుపక్క ప్రాంత రైతులు పోలీసులకు సమాచారం అందించడంతో విచారించి, కుటుంబ సభ్యుడు మునుకుంట్ల సత్తయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, శవ పరీక్ష నిర్వహించి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై సంజీవరెడ్డి తెలిపారు.

## విద్యార్థులందరూ మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి : మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక నరేష్

సికింద్రాబాద్, జూన్ 15(వార్త వేదిక సూర్య)
విద్యార్థులందరూ మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని మోండా మార్కెట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ అన్నారు. ఈ రోజు నూతన విద్యా సంవత్సర ప్రారంభమైన సందర్భంగా కుమ్మరిగూడ, అంబేద్కర్ నగర్, వెస్ట్ మారేడ్‌పల్లి జిపిఎస్ పాఠాశాలలో పర్యటించారు. అనంతరం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... విద్యార్థులతో మాట్లాడి, ప్రతి రోజు పాఠశాలకు తప్పక హాజరు కావాలని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా పిల్లలను ప్రోత్సహించేందుకు 'బస్తీ బాట' కార్యక్రమంలో భాగంగా సమీప ప్రాంతాలను సందర్శించాలని ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమం

దేవరకొండ జూన్ 15 ( వార్తా వేదిక సూర్య):-
దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరాటే మరియు డాన్స్ సమ్మర్ క్యాంపు రెండు నెలలు నిర్వహించడం జరిగినది, ఈరోజు ముగింపు కార్యక్రమం చేయడం జరిగినది. ఈ సందర్భంగా శిక్షణ పొందిన విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ సర్టిఫికెట్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ వి టి సభ్యులతో కలిసి అందజేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దాదాపు 15 సంవత్సరాల నుండి సమ్మర్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని ఎంతోమంది శిక్షణ పొందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో పాల్గొన్నారు అని, క్రీడాకారులకు కళాకారులకు దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. దేవరకొండ నియోజకవర్గం లో ఇంతవరకు ఇండోర్ అవుట్ డోర్ స్టేడియాలు లేకపోవడం దురదృష్టకరమని, పోలీస్ ఆర్మీ నావి రిక్రూట్మెంట్ కి ప్రాక్టీస్ చేయడానికి స్టేడియం లేకపోవడం వల్ల నల్గొండ హైదరాబాదు వెళ్లి శిక్షణ పొందడం జరుగుతుంది అని, అలాగే క్రీడాకారులు కూడా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పోవాలంటే స్టేడియం లేకపోవడం ఎంతో బాధాకరమని, ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు ఇండోర్ అవుట్ డోర్ స్టేడియాల అందుబాటులోకి వచ్చేలాగా చూడాలని క్రీడాకారులను ఆదుకోవాలని అన్నారు. విద్యార్థులకు ఎంతో అద్భుతమైన కరాటే శిక్షణ ఇస్తున్న మాస్టర్ గోపిని అభినందించినారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్ల సురేష్ ,మాకం మహేష్, కరాటే మాస్టర్ గోపి, జగదీశ్వర్ చారి, ఎస్ వెంకన్న




,నారాయణ హెచ్ ఎం రామారావు, లక్పతి, బాలాజీ, రాజు, రహీం క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు




# పాఠశాలల ప్రారంభ వేళ విద్యార్థులతో కలిసి భద్రతా అవగాహన నింపిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్గొండ టౌన్ జూన్ 15వార్తా వేదిక సూర్య

పాఠశాలలు తిరిగి సందడిగా మారిన మొదటి రోజే నల్లగొండ పట్టణంలోని పానగల్ ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక వాతావరణం నెలకొంది. సాధారణంగా తరగతులు ప్రారంభమవుతాయని భావించిన విద్యార్థులకు ఈ రోజు ఒక ప్రత్యేక అనుభవంగా మారింది. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ స్వయంగా ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడటం అందరిలో ఆసక్తిని కలిగించింది. తరగతి గదిలో విద్యార్థుల మధ్య నిలబడి ఎస్పీ గారు ఎంతో సరళంగా మాట్లాడారు. "చదువు మాత్రమే కాదు... జీవితంలో భద్రత కూడా చాలా ముఖ్యం" అంటూ రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. చిన్న వయస్సులో వాహనాలు నడపడం ఎంత ప్రమాదకరమో వివరించారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా అనేక ప్రమాదాలను నివారించవచ్చని, తెలిపారు. ద్విచక్ర వాహనాలపై వెళ్లే క్రమంలో హెల్మెట్ ధరించాలని వారి తల్లితండ్రులకు అవగాహన కలిపించాలని చెప్పారు. తర్వాత ప్రస్తుతం యువత ఎక్కువగా ఉపయోగిస్తున్న మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా గురించి ప్రస్తావించారు. తెలియని వ్యక్తులతో మాట్లాడటం, లింకులు ఓపెన్ చేయడం, వ్యక్తిగత వివరాలు పంచుకోవడం వలన



సైబర్ నేరాలకు గురయ్యే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాల గురించి మాట్లాడుతూ "డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేస్తాయి... మీ లక్ష్యాలను దూరం చేస్తాయి" అంటూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పే మాటలు వినాలని, మంచి స్నేహితులను ఎంచుకోని ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. ఎస్పీ సందేశాలను విద్యార్థులు ఎంతో ఆసక్తిగా విన్నారు. కొందరు విద్యార్థులు ప్రశ్నలు అడగగా, ఆయన సహనంగా సమాధానాలు ఇచ్చారు. కార్యక్రమం ముగిసే సరికి విద్యార్థుల్లో కొత్త అవగాహన, ఉత్సాహం కనిపిం చింది. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, చాక్లెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి, 2 టౌన్ సీఐ రాఘవరావు, ఎస్. ఐ మానస, పోలీసు అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.



## అంగన్ వాడిలో పిల్లలకు పండ్లు బిస్కెట్లు అందజేత

చౌటుప్పల్ ( వార్త వేదిక సూర్య )

మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామం అంగన్ వాడి కేంద్రంలో పిల్లలకు కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఢిల్లీ చంద్రకళ మల్లారెడ్డి దంపతులు తమ మనవరాలి మూడవ సంవత్సరం జ్ఞాపకార్థం పండ్లు, బిస్కెట్ 50 పలకలను, అందజేశారు. ఈ సందర్భంగా ఢిల్లీ చంద్రకళ మల్లారెడ్డి దంపతులను మహిళలు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళలు అంగన్వాడి టీచర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## యువతను రక్షించడానికి కఠిన చర్యలు తీసుకోవాలి

చౌటుప్పల్ ( వార్త వేదిక సూర్య )



చౌటుప్పల్ పట్టణంలో డ్రగ్స్, గంజాయి వాడకం పెరుగుతోందని, మరియు బెల్ట్ షాపులు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, వీటిని అరికట్టి యువతను రక్షించడానికి కఠిన చర్యలు తీసుకోవాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ గారు,డీఎస్పీ మధుసూదన్ రెడ్డి గారికి సిఐ మన్మథ కుమార్ గారికి వినతి పత్రం అందజేశారు మాదకద్రవ్యాల రవాణాను పూర్తిగా అణిచివేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం బెల్టు షాపుల విక్రయదారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. చౌటుప్పల్ పరిసర ప్రాంతాలు అంతర్రాష్ట్ర గంజాయి రవాణాకు ప్రధాన మార్గంగా మారుతుండటంతో పోలీసులు ప్రత్యేక నిఘా మరియు తనిఖీలను ముమ్మరం చేశారు. చౌటుప్పల్ బస్టాండ్ పరిసర ప్రాంతాలలో భారీగా గంజాయి పట్టుబడిన ఘటనలపై మరింత సమాచారం స్థానిక పరిశ్రమలో పనిచేస్తున్నటువంటి కార్మికులు కాంట్రాక్టర్లు గానీ వారి వివరాలు స్థానిక పోలీస్ స్టేషన్లో తెలియపరచాలని అన్నారు., చైర్మన్ గారి తెలిపిన విషయంపై డిఎస్పి గారు సానుకూలంగా స్పందించి డ్రగ్స్ మాఫియా పై ఉక్కు పాదం మోపుతానని హామీ ఇచ్చారు.,

## యశోదమ్మ కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

తుర్కపల్లి జూన్ 15 వార్తా వేదిక సూర్య



యాదాద్రి భువనగిరి జిల్లాలోని తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి తల్లి సొక్కుల యశోదమ్మ మరణించడంతో ఆయన కుటుంబాన్ని పలువురు నాయకులు సోమవారం పరామర్శించారు .ఈ సందర్భంగా యశోదమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులు సోక్కుల బాల్ రెడ్డి, సోక్కుల పాపిరెడ్డి, సోక్కుల భాస్కర్ రెడ్డి లను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గ్రామ సర్పంచిగా ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ సి పి ఎల్ చైర్మన్ సమీర్ సర్వయ్య, వైస్ ప్రెసిడెంట్ రాధాకృష్ణన్, రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచులు సింగం వెంకటేశం, గుంటి శ్రీశైలం, బూత్కూరి నరసింహారెడ్డి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు మాధవరెడ్డి టీజేయు జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎండి యూసఫ్, ముక్తార్ పాషా, బట్టు శ్రీనివాస్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ గాయాలు

తుర్కపల్లి జూన్ 15 వార్తా వేదిక సూర్య

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలైన సంఘటన తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ గ్రామ స్టేజ్ వద్ద సోమవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తుర్కపల్లి మండలం గొల్లగూడెం గ్రామం నుండి యాదగిరి పల్లి కి వెళ్తున్న ఆటో లో వెళ్తున్న మిట్ట మాధవి, జగదేవ్పూర్ నుండి భువనగిరికి వస్తున్న లారీ ఒక్కసారిగా ఢీకొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. .వెంటనే వారిని 108 వాహనంలో గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు

## హామీ నెరవేరకపోతే ఆందోళన ఉధృతం: వనంపల్లి జైపాల్‌రెడ్డి



రాజేంద్రనగర్, జూన్ 15 ( వార్త వేదిక సూర్య ) :

పట్టణాల పరిశుభ్రత కోసం నిత్యం శ్రమిస్తున్న పారిశుధ్య కార్మికులకు కనీస పనిముట్లు కూడా అందించకపోవడం దారుణమని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ వనంపల్లి జైపాల్ రెడ్డి మండిపడ్డారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని కిస్మత్‌పూర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి ఎస్. మల్లేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో పెద్ద సంఖ్యలో పారిశుధ్య కార్మికులు పాల్గొని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన వనంపల్లి జైపాల్ రెడ్డి, రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు గత ఐదు నెలలుగా అవసరమైన జాడుకట్టలు, పారలు, ఇతర పనిముట్లు అందించడం లేదని ఆరోపించారు. ప్రతిరోజూ తెల్లవారుజాము నుంచి వీధుల పరిశుభ్రత కోసం శ్రమిస్తున్న కార్మికులు తమ సొంత డబ్బులతో జాడుకట్టలు కొనుగోలు చేసి విధులు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొనడం బాధాకరమన్నారు. అధికారులు సమస్యలను తెలిసీ పట్టించుకోకుండా వ్యవహరించడం కార్మికుల పట్ల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ఇప్పటికే ఐదు నెలల కాలంలో కేవలం రెండు చీపురు కట్టలు మాత్రమే ఇచ్చారని, అవి కూడా నాసిరకం నాణ్యత కలిగినవిగా ఉండటంతో త్వరగా పాడైపోయాయని తెలిపారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో రోడ్ల పక్కన పెరిగిన చెట్లు, మురుగు కాలువల్లో పేరుకుపోయిన మట్టి తొలగించేందుకు అవసరమైన పారలు, గడ్డపారలు వంటి పరికరాలు లేకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అత్యవసరమైన పనిముట్లు లేకుండా పనులు చేయాలని అధికారుల ఆదేశాలు జారీ చేయడం అన్యాయమని, కార్మికుల భద్రతతో పాటు పనితీరుపై కూడా ప్రభావం చూపుతుందని అన్నారు. పారిశుధ్య కార్మికుల సంక్షేమాన్ని విస్మరించి పరిశుభ్రతపై మాత్రమే దృష్టి పెట్టడం సరైన విధానం కాదని స్పష్టం చేశారు.

ధర్నా అనంతరం రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి. సురేందర్ రెడ్డికి యూనియన్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. సమస్యలపై స్పందించిన డిప్యూటీ కమిషనర్ వారం రోజులలోపు కార్మికులకు జాడుకట్టలు, ఇతర అవసరమైన పనిముట్లు అందజేస్తామని హామీ ఇచ్చారు.

అయితే ఈ హామీ అమలులోకి రాకపోతే వారం రోజుల అనంతరం పారిశుధ్య కార్మికులందరూ విధులను బహిష్కరించి మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరవధిక ఆందోళన చేపడతామని ఏఐటీయూసీ నాయకులు హెచ్చరించారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నయ్య, నర్సింగ్‌రావు, అండాలు, నిర్మల, భారతమ్మ, యాదమ్మ, శాంతమ్మ, వెంకటమ్మ, చెన్నమ్మ, జయమ్మ తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

## ఇందిరమ్మ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

### విపీ గౌతమ్

తుర్కపల్లి జూన్ 15 వార్తా వేదిక సూర్య

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి వి.పి. గౌతమ్ అన్నారు .సోమవారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి, కొండాపురం గ్రామాల్లో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తో కలిసి ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలైన పూరి గుడిసెల్లో, బేరా, రేకుల షెడ్డు ఇండ్లలో నివసించే వారిని గుర్తించి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై హౌసింగ్ అధికారులతో మాట్లాడుతూ మండలంలో ఇందిరమ్మ ఇండ్లు ఎన్ని మంజూరు అయ్యాయని అందులో ఎన్ని పూర్తయ్యాయని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి పురోగతిలో ఉన్న ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం పూర్తయ్యేలా క్షేత్రస్థాయిలో అధికారులు కృషి చేయాలని అన్నారు. జిల్లాలోని అన్ని నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో పూర్తయ్యేల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం అయ్యేలా క్షేత్రస్థాయిలో అధికారులు కృషి చేయాలని జిల్లాలోని అన్ని నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో పూర్తయ్యేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని అన్నారు. గృహప్రవేశాల పురోగతిని త్వరగా



పూర్తిచేయాలని రెండో విడత లబ్ధిదారుల ఎంపిక నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. మండలంలోని నిరుపేదలైన పూర్తి గుడిసెల్లో, డేరా, రేకుల షెడ్డులో నివసించే వారిని గుర్తించి అర్హులైన వారికి ఇందిరమ్మలను మంజూరు చేయాలని అన్నారు జిల్లా కలెక్టర్ అనురాగ జయంతి మాట్లాడుతూ ఇందిరమ్మండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని అధికారులను సూచించారు. పూరి గుడిసెల్లో, డేరా రేకుల, షెడ్డులో నివసిస్తున్నారు .క్షేత్రస్థాయిలో పరిశీలించి గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి. హౌసింగ్ డిఇ శ్రీరాములు, హౌసింగ్ ఏఈ నరేష్ ,గ్రామ సర్పంచులు దొమ్మాట అనురాధ బాబు, శివరాత్రి లావణ్య జహంగీర్, మాజీ సర్పంచ్ సింగం వెంకటేశం, ఏపీవో నారాయణ, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు

## ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, నిరంతరం శ్రమిస్తున్న మన ప్రియమైన నాయకుడు తండు సైదులు గౌడ్

నల్లగొండ బ్యూరో, జూన్ 15 (వార్తా వేదిక సూర్య )

" బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చంద్రం ఫౌండేషన్ చైర్మన్ తిప్పర్తి మాజీ జెడ్పిటిసి జనహృదయనేత బడుగు బలహీన వర్గాల యువ నాయకుడు డాక్టర్ తండు సైదులు గౌడ్ జన్మదినం సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలో ఉన్న గడియారం సెంటర్లో బీసీ సంఘాల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి తండు సైదులు గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా నలగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా వివిధ బీసీ సంఘాల,ఎస్సీ ,ఎస్టీ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల కోసం గత 25 సంవత్సరాలుగా అనేక విధాలుగా సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం ప్రజల ఆలోచన కోసం పనిచేస్తున్నటువంటి తండు. సైదులు గౌడ్ కి భగవంతుడు ఆయురారోగ్యాలు కల్పించి ముందు ముందు మరెన్నో ప్రజలకు సేవలు చేసే విధంగా ఆయనకు అష్టైశ్వర్యాలు కల్పించాలని కోరుతూ రాజకీయ పదవులు కూడా లభించాలని హృదయ పూర్వకంగా కోరుతూ భగవంతున్ని ప్రార్థిస్తున్నాం. బడుగు బలహీన వర్గాల



నాయకుల కోసం ప్రతి ఒక్కరూ అండగా నిలబడి వాళ్లకు రాజకీయంగా ఎలాంటి ఆపద వచ్చిన అందరూ ఒక్కటే నిలబడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ పార్టీ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దండంపల్లి సత్తయ్య ,బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ, బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షుడు కర్నాటి యాదగిరి నేత ,రజక అభివృద్ధి సంస్థ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు సతీష్ కుమార్ ,బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్ గౌడ్ ,బీసీ యువజన సంఘం జిల్లా నాయకుడు అంబటి శివకుమార్, అనత నాగరాజుగౌడ్ ,గడగోజు విజయాచారి, చిన్నోజు రాజుచారి, పులిపాటి జీవన్ ,కొంపెల్లి రామన్న గౌడ్,కర్నాటి జితేందర్ తదితరులు పాల్గొన్నారు.



## 12 వ బెట్టాలియన్ లో 'వైల్డ్ సురక్షే' అవగాహన కార్యక్రమం

నల్లగొండ బ్యూరో, జూన్ 15 (వార్తా వేదిక సూర్య )

నల్గొండ జిల్లా అన్నేపర్తిలోని 12 వ బెట్టాలియన్ లో సెంటర్ ఫర్ వైల్డ్ లైఫ్ స్టడీస్ (సి.డబ్ల్యూ.ఎస్) ఆధ్వర్యం లో 'వైల్డ్ సురక్ష' అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రాజెక్టు కోఆర్డినేటర్ రామిండ్ల తిరుపతి, సురక్ష ట్రైనర్ తిరుపతి త్రివేణి వక్తలు గా పాల్గొనిహాహొసిబ్బందికి వన్యప్రాణుల సంరక్షణ పై అవగాహన కల్పించారు. వన్యప్రాణుల సంరక్షణ, పరిశోధన రంగంలో 40 సంవత్సరాలకు పైగా అనుభవం కలిగిన సెంటర్ ఫర్ వైల్డ్ లైఫ్ స్టడీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వన్యప్రాణుల ప్రవర్తన, వాటి కారణంగా మనుషులతో తలెత్తే సంఘర్షణలు, వన్యప్రాణుల వేట, అక్రమ రవాణా వంటి అంశాల పై సవివరంగా వివరించారు. అలాగే వన్యప్రాణుల సంరక్షణ లో భద్రతా సిబ్బంది, ప్రజల పాత్ర ఎంత ముఖ్యమో తెలియజేశారు.

ముఖ్యంగా పులి, చిరుతపులి, ఎలుగుబంటి వంటి అడవి జంతువులు ఎదురైన సందర్భంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమాజంలో ఉన్న మూఢనమ్మకాల వల్ల అడవి జంతువులకు కలుగుతున్న ప్రమాదాలు, వాటి మరణాలకు దారితీసే పరిస్థితులు, వన్యప్రాణుల చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, హపోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే పోలీసుల లక్ష్యం..

### గ్రీవెన్స్ డేలో బాధితుల ఫిర్యాదులు స్వీకరించి పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్లగొండ బ్యూరో, జూన్ 15 (వార్తా వేదిక సూర్య )



జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించి పరిశీలించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితులు తమ సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మొత్తం దాదాపు 63 మంది బాధితులు భూ వివాదాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక మోసాలు, సైబర్ నేరాలు, తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను అందజేశారు. ప్రతి ఫిర్యాదును శ్రద్ధగా విన్న ఎస్పీ సంబంధిత అధికారులకు తక్షణ విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు న్యాయం అందించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని, ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని ఎస్పీ స్పష్టం చేశారు. బాధితుల సమస్యలను సానుభూతితో వినడం ద్వారా వారికి త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే, ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీసు అధికారుల దృష్టికి తీసుకురావాలని, ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా పరిశీలించి తగిన పరిష్కారం అందించేందుకు జిల్లా పోలీస్ శాఖ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

## గో టు విలేజ్ 40 రోజుల కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### ఎం ఆర్ పి ఎస్ , దేవరకొండ నియోజకవర్గం ఇన్చార్జి బొజ్జ చిన్న మాదిగ

దేవరకొండ జూన్ 15 ( వార్త వేదిక సూర్య):-

ఎంఆర్పిఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఈరోజు దేవరకొండ మండలం పరిధిలో ముదిగొండ గ్రామంలో ఎం.ఆర్.పి.ఎస్‌సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గ ఇన్చార్జి బొజ్జ చిన్న మాదిగ పాల్గొని మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సాధించుకున్న ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఫలాలను గ్రామాలలో చదువుకున్న విద్యార్థులు, నిరుద్యోగులు ఉపయోగించుకొని ఉద్యోగాలు సాధించేలా చైతన్య పరచడంతో పాటు, జాతి ఆత్మగౌరవ పతాకమైన ఎమ్మార్పీఎస్ దిమ్మెలను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసుకొని, జూలై 7న జరిగే ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున పండగ వాతావరణం లో చేపట్టాలని తెలియజేస్తూ మే 25 నుండి జులై 5 వరకు జరిగే గో టు విలేజ్ 40 రోజుల కార్యక్రమం సందర్భంగా ప్రతి గ్రామాలలో జాతిని సంఘటితం చేస్తూ ప్రచారాలలో పాల్గొని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ముందుకు కొనసాగాలని పిలుపునిచ్చారు

# ఆదివారం అమావాస్య రోజు స్మశానంలో భోజనం

**- అచ్చంపేటలో 'ఏం ఎన్ఎస్' ఆధ్వర్యంలో మూఢనమ్మకాలపై సమరం**





**నాగర్ కర్నూల్ ,జూన్ 15 (వార్త వేదిక సూర్య):–** ఆధునిక సాంకేతిక యుగంలో సైన్స్ అండ్ టెక్నాలజీ ఎంతగా అభివృద్ధి చెందుతున్నా, సమాజంలో ఇంకా చేతబడులు, బాణామతి, దయ్యాలు, భూతాలు వంటి అంధవిశ్వాసాలు కొనసాగడం పట్ల మూఢనమ్మకాల నిర్మూలన సంఘం (ఏం ఎన్ ఎస్ ) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అందులో భాగంగా, ఆదివారం (14-06-2026) అమావాస్యను పురస్కరించుకొని.. సంఘం ఫౌండర్ డాక్టర్ బైరి నరేష్ పిలుపు మేరకు నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలోని స్మశాన వాటికలో రాత్రి వేళ వినూత్నంగా భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

**అమాయక ప్రజల భయాలే కేటుగాళ్లకు ఆసరా - ఏం ఎన్ ఎస్ నాయకులు**

ఈ సందర్భంగా ఏం ఎన్ ఎస్ ముఖ్య నాయకులు మాట్లాడుతూ.. దయ్యాలు, భూతాలు, మంత్రాలు, తంత్రాలంటూ వచ్చే తప్పుడు ప్రచారాలను నమ్మి ప్రజలు మోసపోవద్దని, ప్రతి ఒక్కరూ శాస్త్రీయ దృక్పథంతో జీవించాలని పిలుపునిచ్చారు. అమాయక ప్రజల భయాలను, బలహీనతలను ఆసరాగా చేసుకుని కొందరు కేటుగాళ్లు తప్పుడు ప్రచారాలు చేస్తూ, ప్రజలను దోచుకుంటున్నారని మండిపడ్డారు. మంత్రాల ద్వారా నిధులు దొరుకుతాయని, సమస్యలు తీరుతాయని నమ్మించి డబ్బులు వసూలు చేసే మోసగాళ్ల బారిన పడకుండా.. కేవలం సొంత శ్రమను, నైపుణ్యాన్ని నమ్ముకొని ముందుకు వెళ్ళాలని హితవు పలికారు. మూఢనమ్మకాలు నమ్మినంత కాలం ప్రజలు వెనకబడే ఉంటారని, అవి మనుగడకు అడ్డుగోడలని హెచ్చరించారు.

**పోలీసులకు ఫిర్యాదు చేయండి**

సమాజంలో చదువుకున్న యువత, స్వచ్ఛంద సంస్థలు, పౌరులు మూఢనమ్మకాల నిర్మూలనకు చొరవ చూపాలని నాయకులు కోరారు. పరిసరాల్లో ఎవరైనా చేతబడులు, మంత్రాల పేరుతో అమాయకులను మోసం చేస్తున్నట్లు గుర్తిస్తే, వెంటనే స్థానిక పోలీసులకు లేదా అధికారులకు సమాచారం అందించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. భయాలను వీడి, శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకుని, వివేకంతో ఆలోచించినప్పుడే ఆరోగ్యకరమైన, ప్రగతిశీల సమాజ స్థాపన సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.

**గర్భవతితో పాటు తరలివచ్చిన ఏం ఎన్ ఎస్ ప్రముఖులు**

మూఢనమ్మకాలపై వివేచనాస్త్రం విసిరిన ఈ సంచలన స్మశాన భోజన కార్యక్రమంలో.. ఏం ఎన్ ఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చక్కర్ల నీలకంఠం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల మహేష్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నర్రా కళాధర్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఏదుల నాగరాజు, ఏం ఎన్ ఎస్ యూత్ జాతీయ అధ్యక్షులు బైరి అచ్యుత్ రాజ్, యూత్ జాతీయ ప్రధాన కార్యదర్శి గోమాస సందీప్ పాల్గొన్నారు. వీరితో పాటు ఆరు నెలల గర్భవతి అయినప్పటికీ మూఢనమ్మకాలపై పోరాటంలో భాగంగా యూత్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంగోతు ప్రియాంక ఈ కార్యక్రమంలో పాల్గొనడం విశేషం. ఇంకా ఈ వేదికపై నాగర్‌కర్నూల్ జిల్లా సీనియర్ నాయకులు యాట శ్రీకాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి చలం, మహిళా నాయకురాలు హేమలత, జిల్లా యూత్ ప్రెసిడెంట్ దాదిమల్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## ప్రమాదానికి గురైన గీత కార్మికుడిని పరామర్శించిన 'మోకుదెబ్బ' జిల్లా అధ్యక్షుడు గుళ్లపెల్లి వెంకటేష్ గౌడ్



**యాదాద్రి భువనగిరి జిల్లా /వార్త వేదిక సూర్య:–** ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుండి జారిపడి తీవ్రంగా గాయపడిన లక్ష్మక్కపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు బూడిద యాదగిరిని గౌడ జనా హక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ) జిల్లా కమిటీ బాధ్యులు సోమవారం పరామర్శించారు. గత నెల (06-05-2026) రాజపేట మండలం లక్ష్మక్కపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు బూడిద యాదగిరి తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారి కిందపడ్డారు. ఈ ప్రమాదంలో ఆయన వెన్నుపూసకు బలమైన గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నాగోల్‌లోని సుప్రజ హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ అయ్యి, ఇంటి వద్దే పూర్తి బెడ్ రెస్ట్‌లో ఉన్న యాదగిరిని మోకుదెబ్బ జిల్లా అధ్యక్షుడు గుళ్లపెల్లి వెంకటేష్ గౌడ్ బృందం స్వయంగా కలిసి పరామర్శించింది. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు. గీత కార్మికులకు సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా నాయకులు భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా కోఆర్డినేటర్ దూడల వీరస్వామి గౌడ్, బూడిద శరత్ గౌడ్, ఇండ్ల బాల సిద్ధులు, ఇంజ కనకరాజు, బూడిద సంపత్ గౌడ్ తదితర గౌడ జన హక్కుల పోరాట సమితి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ గౌడ యువజన విభాగం మండల అధ్యక్షులుగా గోవర్ధన్ గౌడ్ నియామకం



**మోత్కూరు, జూన్ 15 ( వార్త వేదిక సూర్య):** తెలంగాణ గౌడ యువజన విభాగం మోత్కూరు మండల అధ్యక్షులుగా మున్సిపల్ పరిధిలోని బుజిలాపురం గ్రామానికి చెందిన మొల్కపురి గోవర్ధన్ గౌడ్ నియమిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం వరప్రసాద్ గౌడ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలో గౌడ సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న గోవర్ధన్ గౌడ్ సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పజెప్పినట్లు తెలిపారు. ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందన్నారు. అనంతరం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ గౌడ విద్యార్థి, యువత ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, ఉపాధ్యక్షులు వరప్రసాద్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## తిమ్మాపురంలో వయోవృద్ధుల దినోత్సవం

**- చట్టాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన**



**యాదాద్రి భువనగిరి /వార్తా వేదిక సూర్య :–** జిల్లా మరియు మండల న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశానుసారం, సోమవారం (15-06-2026) ఆత్మకూర్ మండల కేంద్రంతో పాటు తిమ్మాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల వయోవృద్ధుల కార్యదర్శి కౌకుంట్ల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. 60 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క భారతీయ పౌరునికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'సీనియర్ సిటిజన్ కార్డు'ను అందిస్తున్నాయని తెలిపారు. ఈ కార్డు ద్వారా ప్రభుత్వ ప్రయాణాల్లో ప్రత్యేక రాయితీలు, బ్యాంకు డిపాజిట్లపై అదనపు వడ్డీలు, ఉచిత వైద్య సదుపాయాలతో పాటు పలు ప్రభుత్వ పథకాలలో ప్రాధాన్యత లభిస్తుందని వృద్ధులకు క్షేత్రస్థాయిలో వివరించారు. అనంతరం పారా లీగల్ వాలంటీర్ కానుగంటి శ్రీశైలం మాట్లాడుతూ.. వృద్ధులు సమాజంలో ఎలాంటి వేధింపులకు గురైనా, లేదా ప్రభుత్వ పథకాలకు సంబంధించిన పూర్తి ఉచిత సమాచారం కావలసినా ప్రభుత్వ అధికారిక హెల్ప్ లైన్ నెంబర్ 14567 కు కాల్ చేసి తక్షణ సహాయం పొందవచ్చని సూచించారు. న్యాయ సహాయం కోసం వృద్ధులు ఎల్లప్పుడూ మండల న్యాయ సేవ అధికార సంస్థను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ సదస్సు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ పావని, సీహెచ్ఓ రాకేష్ సింగ్ ల ఆధ్వర్యంలో పర్యవేక్షించబడింది. కార్యక్రమంలో స్థానిక వృద్ధులు నరసయ్య, మల్లయ్య, మల్లారెడ్డి, జానమ్మ, సోమక్క, ప్రతాప్ రెడ్డిలతో పాటు హెల్త్ సూపర్‌వైజర్లు, ఏఎన్ఎం (లు, ఆశా కార్యకర్తలు మరియు వైద్య సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించండి. వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయండి



**రామన్నపేట (వార్తా వేదిక సూర్య) జూన్ 15 :** రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామంలో ఈరోజు పాఠశాల పునః ప్రారంభోత్సవం రోజున ఊరిలో ఉన్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకి ఆహ్వానిస్తూ బడిబాట కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. సందర్భంగా గ్రామ సర్పంచ్ జిల్లా మధురవేణి సురేష్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలోనే చదవాలని అలా చదివిన విద్యార్థుల తల్లిదండ్రులకే సంక్షేమ పథకాలు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్న పై అధికారుల సూచనలను ఈ సందర్భంగా తల్లిదండ్రులకు గుర్తు చేశారు.. ప్రభుత్వ పాఠశాలలో అనేక అవకాశాలు కల్పించుకోవడం కోసం దాతలు ముందుకు రావాలని కోరారు. అనంతరంకక్కిరేణి గ్రామానికి మధిర గ్రామమైన రంగమ్మ గూడెంలో ఇంటింటికి తిరుగుతూ తల్లిదండ్రులను మీ విద్యార్థులను పాఠశాలకు పంపించాలని విజ్ఞప్తి చేశారు. దీనికి తల్లిదండ్రులు స్పందిస్తూ రవాణా సౌకర్యం గనుక కల్పిస్తే మా పిల్లల్ని కక్కిరేణి పాఠశాలలో చేర్పిస్తామని తల్లిదండ్రులు హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నడిగోటి పాండు ప్రధానోపాధ్యాయులు బి. ఉపేందర్ జి , ఉపాధ్యాయులు రాజన్ బాబు , భద్రయ్య ,గణేష్ గోపాల్ రెడ్డి , శ్రీనివాసరావు , శేఖర్ రెడ్డి , కృష్ణ , స్వర్ణలత , జ్యోతి , గ్రామ వార్డు సభ్యులు చిల్ల చంద్రశేఖర్ , కోళ్ల సుమలత వెంకన్న , బోడ మనీషా నరసింహా , పిండి సైదులు , చిల్ల మధు , నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బత్తుల కృష్ణ గౌడ్ జన్మదిన వేడుకలు



**రామన్నపేట, (వార్త వేదిక సూర్య) జూన్ 15** రామన్నపేట పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ ఆధ్వర్యంలో బత్తుల కృష్ణ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగినాయి. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుత్తా నర్సిరెడ్డి, పూస బాలకిషన్, రాయిని రమేష్, ఎండి అక్రమ్, సాల్వేరు అశోక్,రామన్నపేట ఉప సర్పంచ్ మోటె రమేష్, వార్డు మెంబర్ అమ్జద్, కొమ్ము శేఖర్, నోముల ప్రవీణ్, ఏటేల్లి ప్రవీణ్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టీ ఆర్ ఎస్ భవన నిర్మాణ రంగ రాష్ట్ర కన్వీనర్‌గా ఎత్తరి గణేష్

**- కో-కన్వీనర్‌గా వరకుప్పల గంగాధర్**




**యాదాద్రి భువనగిరి /వార్త వేదిక సూర్య :–** తెలంగాణ రక్షణ సేన పార్టీ కేంద్ర కార్యాలయంలో భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల రాష్ట్ర ముఖ్య నాయకుల సమావేశం సోమవారం అత్యంత ఉత్సాహభరితంగా జరిగింది. ఈ సమావేశంలో కార్మికుల సంక్షేమం, హక్కుల సాధనకై పోరాడేందుకు గాను 17 మందితో కూడిన 'అడక్ కమిటీ'ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీ రాష్ట్ర కన్వీనర్‌గా ఎత్తరి గణేష్, కో-కన్వీనర్‌గా వరకుప్పల గంగాధర్ ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన టీ ఆర్ ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు ఎల్. రూప్‌సింగ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 24 లక్షల మంది భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులు 48 విభాగాలలో రాత్రింబవళ్లు కష్టపడుతున్నారని తెలిపారు. కార్మిక వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసి దాదాపు 30 సంవత్సరాలు కావస్తున్నా.. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా కేవలం 50 శాతం మందికి (12 లక్షల మందికి) మాత్రమే లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు అందాయని మండిపడ్డారు. మిగిలిన 12 లక్షల మంది కార్మికులకు తక్షణమే లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు జారీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేశారు. కార్మిక వెల్ఫేర్ బోర్డుకు 'సెస్' రూపంలో వచ్చే ప్రతి పైసాను కార్మికుల సంక్షేమం, అభివృద్ధి కోసమే ఖర్చు చేయాలి తప్ప.. ప్రభుత్వం తన సొంత అవసరాల కోసం ఆ నిధులను మళ్లించి దుర్వినియోగం చేయడం చాలా బాధాకరమని రూప్‌సింగ్ ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే, ఇతర రాష్ట్రాల నుండి వస్తున్న వలస కార్మికుల వల్ల స్థానికంగా ఉండే తెలంగాణ కార్మికులకు ఉపాధి దొరకకుండా పోతోందని, రాష్ట్ర ప్రభుత్వం స్థానిక కార్మికులందరికీ పనులు కల్పించేలా బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల హక్కుల కోసం తెలంగాణ రక్షణ సేన ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ నూతన కమిటీ ఎన్నికల కార్యక్రమంలో టీ అర్ ఎస్ రాష్ట్ర నాయకులు దేవల వీరన్న, గుంజే శ్రీను, ఎల్లేష్, గిరిశెట్టి రాజు, పల్లపు దుర్గయ్య, కొడదల శీను, ఎస్. వెంకట్రావు, నాయుడు, పరమేష్ తదితర ప్రముఖ కార్మిక విభాగ నేతలు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణులను కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**రామన్నపేట ( వార్త వేదిక సూర్య ):** నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల బిక్షం సోమవారం రోజున యాదాద్రి జిల్లా రామన్నపేటమండలం నాయి బ్రాహ్మణ సేవా సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగినది . ఈ సమావేశమునకు జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల భిక్షం పాల్గొని మాట్లాడుతూ సమాజంలో అత్యంత ముఖ్యమైన సేవా వృత్తిలో ఒకటి క్షవర వృత్తి ప్రాచీన కాలం నుండి ఈ వృత్తికి ఎనలేని ప్రాధాన్యత ఉన్నది తెలంగాణలో గ్రామీణ పట్టణ మండల జిల్లా స్థాయిలో ఈ వృత్తి చాలా ప్రధానమైనది ఈ వృత్తికి చాలా ఆదరణ ఉన్నది మానవుడు ఆరోగ్యంగా ఉండాలన్న పిల్లలు వృద్ధులు, మహిళలు అందంగా ఆరోగ్యంగా ఉండాలన్న,ఈ వృత్తి ఎనలేని సేవలు ప్రజలకు మేము చేస్తూ ఉంటాము వృత్తిలో అనేక రకాల పరికరాలు వచ్చి కార్పొరేట్ సెలూన్స్ వారు ప్రవేశించి మా వృత్తి నడవకుండా దెబ్బతీస్తున్నారని వృత్తిని దెబ్బతీస్తున్నారని మా నాయి బ్రాహ్మణ వృత్తిదారులకు కూడా ప్రభుత్వం అదునాతైన పరికరాలు ఇచ్చి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం కామారెడ్డి డిక్లరేషన్ గౌరవ శ్రీ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సీఎం ఇచ్చిన హామీలు అమలు చేయాలి మా వృత్తిలోకి అనేక బడా పెట్టు ధరల కంపెనీలు సెలూన్సు ఈ వృత్తిలోకి అనేక క ప్రవేశించి వేల కోట్ల రూపాయలు అర్జిస్తున్నారు కానీ తరతరాలుగా వృత్తి చేస్తూ జీవిస్తూ మా కుటుంబాలు పోషించుకు ఉంటున్నాం జీవిస్తున్న మాత్రం ఇంకా పేదరికంలో మగ్గుతున్నారు అని అన్నారు ప్రాచీన కాలం నుండి అభివృద్ధి నాయి బ్రాహ్మణ వృత్తులలో ఐదువృత్తులు ప్రధానమైనవి నాయి బ్రాహ్మణ మహిళా వృత్తి( మంత్రసాని) క్షవరం. వైద్య. వాయిద్య. దివిటి వృత్తులు ఉన్నాయి సైన్సు వచ్చిన తర్వాత కార్పొరేటు సెలూన్స్ వచ్చిన మా నాయి బ్రాహ్మణులని పెద్ద ఎత్తున దెబ్బతీస్తున్నారు ప్రజలు ఆదరణ అభిమానులతో అభిమానిస్తుంటారు మా జీవో ప్రకారం మా హక్కులు మా కల్పించాలి మా వృత్తి రక్షణ కల్పించి మా హక్కులు మాకు ఇవ్వాలి ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇల్లు కట్టి వాలి ఇవ్వాలని మహిళలకు బ్యూటీ శిక్షణ ఇప్పించాలని క్షవరవృత్తి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని చదువుకునే పిల్లల్ని రెసిడెన్షియల్ స్కూల్లో జాయిన్ చేయాలని క్షవర త్తిదారులకి ఇచ్చిన కరెంటు ఉచిత విద్య విద్యుత్తు బకాయిలను వెంటనే విడుదల చేయాలని అన్నారుమా యొక్క డిమాండ్ ;

1( నాయి బ్రాహ్మణ ఫెడరేషన్కు పాలకమండలి ఏర్పాటు చేయాలని. 3. 50 సంవత్సరాలు నిండిన నాయి బ్రాహ్మణులకు పెన్షన్ ఇవ్వాలి

3)ఎస్సీ, ఎస్టీ మాదిరిగా రక్షణ చట్టం చేయాలని



4) దేవస్థాన కళ్యాణ కట్టలో పనిచేస్తున్న క్షురకులకు పర్మిట్ చేయాలని

5పాఠశాలలో. హాస్టల్లో. హాస్పిటల్లో. పోలీస్ శాఖలో. బార్బర్ పోస్టులు భర్తీ చేయాలని. మహిళలకు వృత్తి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

6ప్రతిక్షవర వృత్తిదానికి మెడికల్ కిట్టు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు రాపర్తి గణేష్ ఉపాధ్యక్షుడు దడిపెల్లి గణేష్ కోశాధికారి వావిళ్ళ సంతోష్ వేముల అశోక్ రాస మల్ల శ్రీకాంత్ జంపాల మురళి మహేష్ వేముల దశరథ డి నాగరాజు జంపాల నరేష్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యార్థుల తల్లిదండ్రులకే 'ప్రీ-ప్రైమరీ' పోస్టుల్లో అవకాశం ఇవ్వాలి

**- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆడెపు శ్రీనివాస్ మాదిగ**



**మోటకొండూరు (వార్త వేదిక సూర్య ):–** మోటకొండూరు మండలంలోని మోటకొండూరు, కాటేపల్లి, ముత్తిరెడ్డిగూడెం, చామపురం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలకు మంజూరైన 'ప్రీ-ప్రైమరీ స్కూల్ టీచర్ మరియు ఆయా' పోస్టుల భర్తీలో.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులకే మొదటి అవకాశం కల్పించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆడెపు శ్రీనివాస్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం (15-06-2026) ఆయన మండల విద్యాశాఖ అధికారికి ఒక వినతి పత్రాన్ని సమర్పించా రు. ఈ సందర్భంగా ఆడెపు శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ.. ఒకవైపు విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు ఎంతో కష్టపడి గ్రామగ్రామాన తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని ఆర్భాటంగా ప్రచారం చేస్తున్నారని గుర్తుచేశారు. సర్కారు బడుల్లో చేరిన పిల్లలకు ఉచిత పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, స్కూల్ యూనిఫాం అందిస్తున్నారని తెలిపారు. కానీ, తీరా ఇక్కడ పోస్టులు మంజూరయ్యే సరికి.. తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో చదివిస్తున్న వారు కూడా ఈ ప్రభుత్వ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకోవడం ఎంతవరకు న్యాయమని ఆయన ప్రశ్నించారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలను నమ్ముకుని, తమ పిల్లలను అక్కడే చదివిస్తున్న పేద విద్యార్థుల తల్లిదండ్రులకే ఈ ప్రీ-ప్రైమరీ టీచర్, ఆయా పోస్టులలో అవకాశం కల్పించాలని విద్యాశాఖ అధికారులను కోరారు. ఈ విషయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రత్యేకంగా దృష్టిలో ఉంచుకొని, తగిన చర్యలు తీసుకొని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రులకే న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ తరఫున విజ్ఞప్తి చేశారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
|| మంగళవారం ||
జూన్ 16, 2026
సంపుటి : 2, సంచిక : 27
Follow:





# మహేశ్వరంలోని అన్ని గ్రామాలను ఫోర్త్ సిటీలో కలిపేంత వరకు పోరాటం చేస్తాం

- మహేశ్వరం మండలంలో అన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపాలి
- ఫ్యూచర్ సిటీలో మహేశ్వర మండలాన్ని కలపడానికి తీర్మానాలు చేద్దాం
- ఫ్యూచర్ సిటీ జేఏసీ చైర్మన్ రఘుపతి
- ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు కర్నాటి మనోహర్ నేత



**మహేశ్వరం జూన్ 15 వార్త వేదిక సూర్య :** మహేశ్వరం మండలంలో ఉన్న అన్ని గ్రామాలను ఫోర్త్ సిటీలో కలిపేంత వరకు పోరాటం చేస్తామని ఫ్యూచర్ సిటీ జేఏసీ చైర్మన్ రఘుపతి, ఫ్యూచర్ సిటీ జేఏసీ అధ్యక్షుడు కర్నాటి మనోహర్ నేత, జేఏసీ సభ్యులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, వర్కల యాదగిరి, గదగూటి మహేందర్ ముదిరాజ్, శ్రీహరి, సుదర్శన్ తదితరులు అన్నారు. మహేశ్వరం మండల కేంద్రంలో ఫ్యూచర్ సిటీ జేఏసీ నాయకులు ఫ్యూచర్ సిటీలో మహేశ్వరం మండలం పూర్తి విలీనం కోరుతూ ఫ్యూచర్ సిటీలో కేవలం కొన్ని గ్రామాలను మాత్రమే కలపకుండా మహేశ్వర మండలాన్ని పూర్తిగా విలీనం చేసేలా భవిష్యత్తు కార్యాచరణ పై ప్రధాన అజెండాగా చర్చించారు. ఆ దిశగా పోరాటం చేయాలని కార్యాచరణకు రూపకల్పన చేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ చారిత్రాత్మకమైన మహేశ్వరం మండల ప్రాంతం అన్ని రంగాల్లో వెనకబడి ఉ ఒదన్నారు. మనలో ఐక్యత లోపం నిర్లక్ష్యం కారణంగా మన కళ్ళముందే మన ప్రాంతంలో ఉన్న వివిధ ప్రభుత్వ కార్యాలయాలను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. మన మహేశ్వరానికి అన్యాయం జరగబోతుందన్నారు. చారిత్రాత్మకమైన మహేశ్వరం మండల ప్రాంతం అన్ని రంగాల్లో వెనకబడి ఉందన్నారు. ఈ ప్రాంతంలో వివిధ రాజకీయాల్లో అంచలంచెలుగా ఎదిగారన్నారు. మనలో ఐక్యత లేక పోవడంతో ఆయా రాజకీయ పార్టీలకు కొమ్ము కాస్తూ మన ప్రాంత అభివృద్ధిని చేసుకోలేక పోయామన్నారు. మన ప్రాంతంలో ఉన్న వివిధ కార్యాలయాలు ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారన్నారు. భావితరాల భవిష్యత్తు కోసం, మన భవిష్యత్తు మన పిల్లల భవిష్యత్తు, బాగుండాలంటే ఫ్యూచర్ సిటీలో మహేశ్వరం మండలాన్ని కలపాల్సిందే అన్నారు. మన ప్రాంత భవిష్యత్తు కోసం రాజకీయ జెండాలు పక్కన పెట్టి కేవలం ఫ్యూచర్ సిటీలో కలపడం కోసమే మన పోరాటం అని గుర్తుంచు కోవాలన్నారు. మహేశ్వరం మండల మనగడను కాపాడు కోవడానికి యుద్ధానికి శ్రీకారం చుట్టాలని నిర్ణయించామన్నారు. మండలంలోని అన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలిపేంత వరకు పోరాటం ఆపేది లేదన్నారు. ప్రాంత అభివృద్ధి కోసం ఎంత వరకైనా పోరాటం చేస్తామని తెలిపారు. ప్రతి గ్రామంలో గ్రామ సభలు పెట్టండి తీర్మానాలు చేయండి. లేకపోతే చరిత్ర హీనులుగా మిగిలిపోతారన్నారు, అభివృద్ధి అడ్డుకుంటే పుట్టగతులు ఉండవన్నారు. ఐక్యమత్యంగా ఉండి పార్టీలకతీతంగా మన ప్రాంత అభివృద్ధికి సహకరించుకుందాం అన్నారు. చేతులు జోడించి నమస్కరించి చెబుతున్నాము గ్రామంలో ప్రతి సర్పంచ్ ప్రజలతో సమావేశాలు ఏర్పాటు చేసి ఫ్యూచర్ సిటీకి అనుకూలంగా తీర్మానాలు చేయించి ప్రభుత్వానికి పంపిద్దాం తెలిపారు. మహేశ్వరం మండలాన్ని పూర్తిగా ఫ్యూచర్ సిటీలో కలిపి ఎందుకు సహకరించాలని కోరారు.

## విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ




**మోత్కూరు, జూన్ 15 ( వార్త వేదిక సూర్య):** ప్రభుత్వ పాఠశాల విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ ఉచితంగా పుస్తకాలు,నోట్ బుక్స్,టై బెల్టు పాఠశాల యూనిఫామ్ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. ఇటీవల పదవ తరగతి పరీక్షల్లో ప్రైవేట్ పాఠశాల దీటుగా పోటీపడి మండలంలో 564 మార్కులు సాధించి ట్రిబుల్ ఐటీకి ఓ విద్యార్థినీ పంపించినట్లు చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే తమ ముందున్న లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తొర్ర ఉప్పలయ్య, ఇండ్ల రాంప్రసాద్, వెంకటేష్, జయశ్రీ,విమల జినుకల ప్రవీణ్,,మేకల శశికుమార్, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అర్వపల్లికి బయలు దేరిన బారాస నాయకులు



**మోత్కూరు, జూన్ 15 ( వార్త వేదిక సూర్య):** అర్వపల్లిలో సోమవారం జరిగే బారాస తుంగతుర్తి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశానికి మోత్కూరు భారాస మండల నాయకులు అర్వపల్లికి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బారాస మండల అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి, కొండ సోంమల్లు, గజ్జి మల్లేశం, అండెం రాజిరెడ్డి, వస్తాద్, యాదగిరి గుంటి దేవా పొన్నెబోయిన మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

## పాడిచేడులో ప్రైవేట్ పాఠశాల బస్సులను అడ్డుకున్న గ్రామపంచాయతీ పాలకవర్గం






**మోత్కూరు, జూన్ 15 ( వార్త వేదిక సూర్య):** మండలంలోని పొడిచేడు గ్రామానికి సోమవారం వచ్చిన ప్రైవేట్ పాఠశాలల బస్సులను అడ్డుకున్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రం చెందిన అక్షర ఉన్నత పాఠశాల బస్సుతోపాటు నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం అమ్మనుబోలు గ్రామానికి చెందిన న్యూ బ్రిలియంట్ పాఠశాలలు బస్సులను గ్రామంలోకి రాకుండా అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆ గ్రామ సర్పంచ్ జిట్ట సైదులు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాల దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన ఫలితాలు వస్తున్నాయని, బడి ఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలోనే తల్లిదండ్రులు పంపించాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలలకు తమ పిల్లలను పంపవదని ఇటీవల గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ ఏకగ్రీవంగా తీర్మానించినట్లు వివరించారు.


## మానాయికుంటలో విద్యుత్ హై టెన్షన్ వైర్లు తొలగించాలని ఆర్డీవోకు వినతి



**మోత్కూరు, (అడ్డగూడూరు ): జూన్ 15 ( వార్త వేదిక సూర్య):** మండలంలోని మానాయికుంట గ్రామ మధ్యలో నుండి వెళు తున్న 33/11 హై టెన్షన్ వైర్లను తొలగించాలని ఆ గ్రామ యువకులు ఉప్పల శాంతి కుమార్,చిప్పలపల్లి వంశీ కుమార్ సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని నిర్వహిస్తున్న ప్రజావాణిలో ఆర్డీవో కృష్ణారెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాలిగౌరారం నుండి మోత్కూరు మధ్యలో నుండి హై టెన్షన్ బయర్లు గత కొన్ని సంవత్సరాలుగా కింద నుంచి వెళ్తున్నాయని, ఇటీవల గురజాల వంతెన నిర్మించడంతో రోడ్డు ఎత్తు పెరిగి వైర్లు మరింత క్రిందికి వేలాడుతున్నాయని తెలిపారు. రానున్న వర్షాకాలంలో గాలి దుమారం వీస్తే వైర్లు తెగి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయాన్ని తెలియజేయగానే ఆర్డీవో సానుకూలంగా స్పందించినట్లు శాంతి కుమార్ ,వంశీ తెలిపారు.

## వికలాంగుడు అదృశ్యం..

- పోలీసులకు భార్య ఫిర్యాదు



**మహేశ్వరం, జూన్ 15: వార్త వేదిక సూర్య :** మహేశ్వరం మండల పరిధిలో ఓ శారీరక వికలాంగుడు అదృశ్యమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కందుకూరు మండలం జైతారం గ్రామానికి చెందిన పొట్టి జంగయ్య (45) ఈ నెల 10వ తేదీ నుంచి కనిపించకుండా పోయినట్లు ఆయన భార్య పొట్టి పద్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు వివరాల ప్రకారం.. జైతారం గ్రామానికి చెందిన పొట్టి జంగయ్య చిన్నప్పటి నుంచే శారీరక వికలాంగుడు. ఈ నెల 10వ తేదీ ఉదయం ఆయన భార్య పద్మ, కుమార్తె కూలి పనులకు వెళ్లగా జంగయ్య ఇంటి వద్దనే ఉన్నాడు. మధ్యాహ్నం ఇంటికి తిరిగి వచ్చిన పద్మకు జంగయ్యతో పాటు ఆయన ఉపయోగించే యాక్టివా 3 వీలర్ స్కూటీ కూడా కనిపించలేదు. సాయంత్రం వరకు ఇంటికి రాకపోవడంతో బంధువులు, పరిసర ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. విచారణలో భాగంగా జంగయ్య మహేశ్వరం మండలంలోని తుమ్మలూరు గ్రామంలో నివసించే బంధువుల ఇంటికి వెళ్లినట్లు తెలిసింది. అక్కడి నుంచి ఉదయం 11 గంటల సమయంలో బయలుదేరినప్పటికీ తిరిగి ఇంటికి చేరుకోలేదని సమాచారం. అప్పటి నుంచి ఆయన ఆచూకీ తెలియకపోవడంతో భార్య పద్మ పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## విద్యార్థులకు స్వాగతం పలికిన ఉపాధ్యాయులు

- రోజే విన్నూత్న కార్యక్రమం..

పలువురు అభినందనలు

**మోత్కూరు, జూన్ 15 ( వార్త వేదిక సూర్య):** వేసవి సెలవులు ముగిసి సుమారు 50 రోజుల తర్వాత సోమవారం నూతన విద్యా సంవత్సరం అడుగుపెట్టిన విద్యార్థులు. చక్కటి ఉన్నత విద్యను అభ్యసించాలని, విద్యార్థుల జీవితాలలో జ్ఞాన జ్యోతులు వెలగాలని, చిన్నారులను హారతులతో అక్షింతలతో ఆశీర్వచనం పలికి తరగతి గదిలోకి ఉపాధ్యాయులు ఆహ్వానించిన ఘటన మండలంలోని పాలడుగు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విన్నూతమైన రీతిలో విద్యా సంవత్సరం ప్రారంభమైంది. పాఠశాలను అంగరంగ వైభవంగా అలంకరించి పాఠశాల ప్రాంగణంలో సరస్వతి మాతకు జ్యోతి ప్రజ్వలన గావించి విద్యార్థులందరినీ మంగళ వాయిద్యాల మధ్య తరగతి గదిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆ గ్రామ సర్పంచ్ అంతటి భగవంత్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరి నీ విద్యార్థి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలకే పంపించాలని కోరారు. పాఠశాల ప్రారంభ రోజునే అందంగా తీర్చిదిద్దిన ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ బృందానికి పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై కమలాకర్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మేన్ మిడిదొడ్డి శైలజ, ఉపాధ్యాయులు వెంకటగిరి, రాములు, విజయ,ప్రశాంతి, నికిత, స్వాతి, గ్రామస్తులు,



సమ భావన సంఘాలు,విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ కళాశాలలో ఉచిత ప్రవేశాలకు ఎంపిక

**మోత్కూరు, జూన్ 15 ( వార్త వేదిక సూర్య):** ఇటీవల పదోతరగతి ప్రతిభ కనబరిచిన స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన10 విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన డిఆర్డిఏ పథకంలో భాగంగా న్యూ శ్రీ చైతన్య, ఎస్.ఆర్.ఆల్ఫా జూనియర్ కళాశాల లాంటి వివిధ కార్పొరేట్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సర ఉచిత ప్రవేశాలకు ఎంపికయ్యారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా తమ పాఠశాల విద్యార్థులు ప్రతి ఏడాది ఉత్తమ మార్కులు సాధించి, కార్పొరేట్ కళాశాలలో సీట్లు పొందుతున్నారని అన్నారు. ఈ పరీక్షల్లో భాగంగా మండల ప్రభుత్వ పాఠశాలలు కంటే తమ పాఠశాల విద్యార్థి 564 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచిన కొక్కుల ఉషశ్రీ ట్రిబుల్ ఐటీ బాసరలో ప్రవేశం పొందడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ సమావేశంలో ఆయన వెంట ఆ పాఠశాల ఉపాధ్యాయులు తొర్ర ఉప్పలయ్య, ఇండ్ల రాంప్రసాద్, జినుకుల ప్రవీణ్, జయశ్రీ, విమల, వెంకటేష్, శశి కుమార్ తదితరులు ఉన్నారు.












Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**